CELEBRATING 11TH YEAR ANNIVERSARY

ప్రకటన కర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి 11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 56 పేజీలు :12 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | ఆదివారం 2 నవంబర్ 2025 | వెల : 5/-రూ ॥

VOLUME :12 ISSUE :56 PAGES :12 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | SUN 2 NOVEMBER 2025 | PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur


## కాశీబుగ్గ తొక్కిసలాటపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి... రూ.2 లక్షల పరిహారం

- శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట
- 9 మంది భక్తుల మృతి
- ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన ప్రధాని మోదీ
- పీఎం జాతీయ సహాయ నిధి నుంచి ఎక్స్‌గ్రేషియా ప్రకటన
- మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల ఆర్థిక సాయం
- గాయపడిన వారికి రూ. 50,000 పరిహారం



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొక్కిసలాట జరిగి 9 మంది మరణించిన ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దురదృష్టకర సంఘటన అత్యంత

వివరాలు 2లో..

## బీజేపీ, జేడీయూ ఇన్నేళ్లేం చేశాయి?

ఎన్డీయే కీలక హామీపై ప్రియాంక గాంధీ ప్రశ్న



- ఎన్డీయే కోటి ఉద్యోగాల హామీ గురించి మీడియా ప్రశ్నించగా స్పందించిన ప్రియాంక గాంధీ
- బీజేపీ నకిలీ జాతీయవాదాన్ని ప్రచారం చేస్తోందని విమర్శ
- ప్రజల దృష్టిని మళ్లించలేక ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆగ్రహం

వివరాలు 2లో..



- కాశీబుగ్గ ప్రమాద ఘటనపై ఏపీ ప్రభుత్వం ప్రకటన
- ఘటనలో 9 మంది భక్తులు మృతి, 13 మందికి గాయాలు
- మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం
- గాయపడిన వారికి రూ. 50 వేల చొప్పున చికిత్స ఖర్చులు
- ఘటనపై ఉన్నతస్థాయి కమిటీతో విచారణకు ఆదేశం
- భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ

# కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట, 9 మంది భక్తుల మృతి

- ఏకాదశి కావడంతో ఆలయానికి భారీగా పోటెత్తిన భక్తులు
- ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు నాయుడు
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం
- కొనసాగుతున్న సహాయక చర్యలు.. మృతుల సంఖ్య పెరిగే అవకాశం





పెన్ పవర్ డెస్క్:శ్రీకాకుళం జిల్లాలో ఘోర విషాదం చోటుచేసుకుంది. కాశీబుగ్గ పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం జరిగిన తొక్కిసలాటలో 9 మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటనలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఏకాదశి పర్వదినం కావడంతో ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడమే ఈ విషాదానికి కారణమైంది. ఏకాదశి సందర్భంగా వేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వేలాదిగా భక్తులు కాశీబుగ్గ ఆలయానికి పోటెత్తారు. ఒక్కసారిగా రద్దీ పెరిగిపోవడంతో తోపులాట జరిగి, అది కాస్తా తొక్కిసలాటకు దారితీసింది. ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే పలువురు భక్తులు కిందపడిపోయారు. వారిపై నుంచి ఇతరులు పరుగులు తీయడంతో ఊపిరాడక కొందరు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషాద ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వేంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ విషాద ఘటనలో భక్తులు మృతి చెందడం హృదయ విదారకం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని ఆయన పేర్కొన్నారు. గాయపడిన వారికి వేగంగా, సరైన వైద్యం అందించాలని

వివరాలు 2లో..

## కాశీబుగ్గలో తొక్కిసలాట ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి

- అంతపెద్ద తుపానులో ఎక్కువ ప్రాణనష్టం లేకుండా చూశాం... కానీ ఇవాళ భారీ ప్రాణ నష్టం జరిగింది: సీఎం చంద్రబాబు
- కాశీబుగ్గ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం
- ప్రైవేటు వ్యక్తుల బాధ్యతారాహిత్యం వల్లే ఈ ఘోరం జరిగిందని వ్యాఖ్య
- ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- పోలీసులకు ముందే సమాచారం ఇచ్చి ఉంటే ప్రాణనష్టం ఉండేది కాదన్న సీఎం
- సత్యసాయి జిల్లా సభలో మృతులకు రెండు నిమిషాలు మౌనం పాటింపు
- పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఈ ఘటనపై స్పందించిన చంద్రబాబు



పెన్ పవర్ డెస్క్:శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి, ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు వ్యక్తుల బాధ్యతారాహిత్యం, నిర్లక్ష్యం కారణంగానే ఇంత పెద్ద ప్రాణనష్టం జరగడం అత్యంత బాధాకరమని అన్నారు. ఈ దుర్ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. శనివారం శ్రీ సత్యసాయి జిల్లా పెద్దన్నవారిపల్లిలో 'పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు. అనంతరం జరిగిన ప్రజావేదిక సభలో ఆయన మాట్లాడుతూ కాశీబుగ్గ ఘటనను ప్రస్తావించారు.

అంత పెద్ద తుపానులో ముందస్తు ప్రణాళిక ద్వారా ఎక్కువ ప్రాణ నష్టం లేకుండా చూడగలిగామని... తీరా చూస్తే ఈరోజు ప్రైవేటు వ్యక్తుల బాధ్యతా రాహిత్య చర్యలతో ఇంత పెద్ద

వివరాలు 2లో..



## బీహార్ లో ఎన్నికల ప్రచారానికి మొంథా తుపాను దెబ్బ

- బీహార్‌ను అతలాకుతలం చేస్తున్న మొంథా తుపాను
- ఎన్నికల ప్రచార సభలపై తీవ్ర ప్రభావం
- హెలికాప్టర్లు ఎగరక పలువురు నేతల ర్యాలీలు రద్దు
- వరి పంటకు తీవ్ర నష్టం.. రైతుల ఆందోళన
- పలు జిల్లాలకు భారీ వర్ష సూచన జారీ
- ఆదివారం నుంచి వాతావరణంలో మెరుగుదల

పెన్ పవర్ డెస్క్:తీరం దాటినా గానీ మొంథా తుపాను అనేక రాష్ట్రాలను అతలాకుతలం చేస్తోంది. తాజాగా, బీహార్ రాష్ట్రంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, బలమైన ఈదురు గాలుల కారణంగా జనజీవనం స్తంభించడంతో పాటు, రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంపై కూడా తీవ్ర ప్రభావం పడింది. ప్రతికూల వాతావరణంతో శుక్రవారం దాదాపు 23 ఎన్నికల ర్యాలీలు రద్దయ్యాయి. శనివారం కూడా ఇదే పరిస్థితి కొనసాగనుంది. వాతావరణం అనుకూలించ

వివరాలు 2లో..

## ఏపీలో ఈ నెల 3 నుంచి ధాన్యం కొనుగోళ్లు... 48 గంటల్లోనే రైతులకు డబ్బులు

- నవంబరు 3 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు
- వాట్సాప్ సందేశంతో సులభంగా రైతుల రిజిస్ట్రేషన్
- ఈ ఖరీఫ్ సీజన్‌లో 51 లక్షల టన్నుల సేకరణ లక్ష్యం
- ధాన్యం కొన్న 48 గంటల్లోగా రైతుల ఖాతాల్లోకి డబ్బులు
- రాష్ట్రవ్యాప్తంగా 5 వేలకు పైగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- తాడేపల్లిగూడెంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్న మంత్రి నాదెండ్ల

వివరాలు 2లో..



## కాశీబుగ్గ ఆలయం ప్రభుత్వానికి చెందినది కాదు: దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఫ్యాక్ట్ చెక్

- శ్రీకాకుళం కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాటపై స్పందించిన మంత్రి ఆనం
- వెంకటేశ్వర ఆలయం ప్రభుత్వ దేవాదాయ శాఖ పరిధిలో లేదని స్పష్టీకరణ
- ఓ ప్రైవేట్ వ్యక్తి తన సొంత స్థలంలో, సొంత నిధులతో నిర్మించిన ఆలయమని వెల్లడి
- 3 వేల సామర్థ్యమున్న ఆలయానికి 25 వేల మంది రావడమే ప్రమాదానికి కారణం
- నిర్వాహకులు ఏర్పాట్లు చేయకపోగా, ప్రభుత్వానికి సమాచారం ఇవ్వలేదని ఆరోపణ
- సీఎం ఆదేశాలతో సహాయక చర్యలు ముమ్మరంగా జరుగుతున్నాయని వెల్లడి

వివరాలు 2లో..



## గత ప్రభుత్వ హయాంలో నా ఫ్యామిలీని టార్గెట్ చేశారు

- మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ సంచలన వ్యాఖ్యలు
- ఫ్యామిలీపై క్రిమినల్ కేసులు పెట్టారని ఆరోపణ
- అమరావతి రైతుల పోరాటాన్ని కొనియాడిన మాజీ సీజేఐ



పెన్ పవర్ డెస్క్:సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ హ యాంలో తన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేశారని ఆయన ఆరోపించారు.

వివరాలు 2లో..

## హైదరాబాద్ స్కూల్లో విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడిన నారా భువనేశ్వరి

- ఎన్టీఆర్ ట్రస్ట్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భువనేశ్వరి సందడి
- విద్యార్థులతో ముచ్చటించిన నారా భువనేశ్వరి
- ఎన్టీఆర్ కుటీరంలో జరిగే స్పోర్ట్స్ ఫెస్ట్‌ను ప్రారంభించిన నారా భువనేశ్వరి

వివరాలు 2లో..



## అమెరికా షట్ డౌన్.. 31 రోజుల్లో రూ. 62 వేల కోట్ల సంపద ఆవిరి

- కీలక బిల్లుల విషయంలో అధికార, విపక్షాల మధ్య కుదరని సయోధ్య
- షట్ డౌన్ ప్రభావంపై కాంగ్రెషనల్ బడ్జెట్ ఆఫీస్ అంచనాలు విడుదల
- 8 వారాలు షట్ డౌన్ అయితే 14 బిలియన్ డాలర్ల ఆర్థిక నష్టం జరుగుతుందని అంచనా



పెన్ పవర్ డెస్క్:అమెరికాలో షట్‌డౌన్ కొనసాగుతోంది. కీలక బిల్లుల విషయంలో అధికార, విపక్షాల మధ్య సయోధ్య కుదరకపోవడంతో 31 రోజులుగా అమెరికా ఆర్థిక వ్యవస్థ షట్ డౌన్‌లోనే ఉంది. నెల రోజులకు పైగా షట్‌డౌన్ కావడంతో అమెరికా ఆర్థిక వ్యవస్థలో 7 బిలియన్ డాలర్లకు పైగా సంపద ఆవిరైంది. ఈ మేరకు కాంగ్రెషనల్ బడ్జెట్ కార్యాలయం అంచనా వేసింది. ఇది మన కరెన్సీలో రూ. 62,149 కోట్లకు పైగా ఉంటుంది.

వివరాలు 2లో..

# హైదరాబాద్ స్కూల్లో విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడిన నారా భువనేశ్వరి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ పాఠశాలలో ఆమె విద్యార్థులతో సరదాగా గడిపారు. రెండు జట్ల మధ్య మ్యాచ్ కోసం టాస్ వేశారు. అనంతరం విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఆ తర్వాత వారితో కలిసి ఉత్సాహంగా వాలీబాల్ ఆడారు. హైదరాబాద్ సమీపంలోని మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్‌లో ఉన్న ఎన్టీఆర్ కుటీరంలో మూడు రోజుల పాటు జరిగే ఎన్టీఆర్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ఫెస్ట్ పోటీలు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భువనేశ్వరి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్టీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్‌పర్సన్‌గా కాకుండా ఒక అమ్మలాంటి వ్యక్తిగా వ్యవహరిస్తున్నానని అన్నారు. తమ ట్రస్ట్ సంపద కోసం కాకుండా విద్యార్థుల భవిష్యత్తు కోసం పాటుపడుతోందని తెలిపారు. దేశానికి సేవ చేసే పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుకునే సమయంలోనే జీవితంపై అవగాహన పెంచుకుని ముందుకు సాగాలని సూచించారు.ఎన్ని అవరోధాలు వచ్చినా వెనక్కి చూడకుండా ముందుకు సాగడమే లక్ష్యంగా విద్యార్థి దశలోనే ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆమె అన్నారు. ఈ క్రీడలు కేవలం పోటీలు మాత్రమే కాదని, మీ భవిష్యత్తు కలలకు వేదిక అని అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్‌లో చదువుకున్న విద్యార్థులు దేశవిదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని, వారు దేశం కోసం పని చేస్తున్నారని తెలిపారు. మీ నమ్మకమే మార్గం సుగమం చేస్తుందని విద్యార్థులకు సూచించారు. విద్యార్థి దశలోనే లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, అందుకు తమ ట్రస్ట్ పూర్తి సహాయసహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ప్రారంభమైన ఈ క్రీడా పోటీల్లో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. ఈ క్రీడా పోటీల్లో దాదాపు 40 పాఠశాలలు, కళాశాలలకు చెందిన వెయ్యి మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎడిటర్ వ్యూ

# అయితే 150..లేకపోతే 10.. ప్రశాంత్ కిషోర్ లెక్కలేంటో?

దేశంలోనే అత్యంత పాపులర్ పొలిటికల్ స్ట్రాటజిస్ట్ (వ్యూహకర్త)గా పేరుగాంచిన ప్రశాంత్ కిశోర్ (పీకే) సొంత రాష్ట్రం బిహార్ రాజకీయాల్లో ఎదుర్కొంటున్న సవాళ్లు ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. నరేంద్ర మోదీ, జగన్, స్టాలిన్, మమతా బెనర్జీ లాంటి ఎందరినో ప్రధానులను (మోడీని), ముఖ్యమంత్రులను చేసిన ఘనత ఆయనకు ఉంది. అలాంటి పీకే, తన జన సురాజ్ పార్టీ ని బిహార్‌లో అధికారంలోకి తెచ్చే విషయంలో మాత్రం ఆపసోపాలు పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**150 లేకపోతే 10... లెక్కల్లో మ్యాజిక్**

బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పీకే చేసిన వ్యాఖ్యలు ఈ చర్చకు మరింత ఆజ్యం పోశాయి. తమ పార్టీకి 150కి పైగా సీట్లు వస్తాయని, లేకపోతే 10 కంటే తక్కువ సీట్లకే పరిమితం అవుతామని ఆయన ప్రకటించడం వ్యూహాత్మకంగా కనిపిస్తోంది. మధ్యేమార్గం ఉండదంటూ ఆయన చేసిన వ్యాఖ్య... ఓటర్లను జన సురాజ్ వైపు మొగ్గు చూపేలా, దీర్ఘకాలంగా నెలకొన్న నిరాశను తొలగించేలా విశ్వాసాన్ని నింపే ప్రయత్నంగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ప్రకటన పీకేకు ఉన్న లెక్కల మీద నమ్మకాన్ని సూచించినా, ఇది బిహార్ ఓటర్ల మనసును ఎంతవరకు ప్రభావితం చేస్తుందనేది చూడాలి.

**సొంత పోటీపై వెనుకడుగు ఎందుకు?**

జన సురాజ్ పార్టీని స్థాపించినా, పీకే సొంతంగా పోటీ చేయకపోవడం కూడా విమర్శలకు కేంద్రబిందువైంది. ఒకానొక దశలో రాఘోపూర్ లేదా కర్గహార్ నుంచి బరిలో ఉంటానని పీకే హింట్ ఇచ్చినా, తుది నిర్ణయంగా ఈ ఎన్నికల్లో పోటీ చేయకూడదని పార్టీ నిర్ణయించిందని ప్రకటించారు. దీనిపై సోషల్ మీడియాలో 'పీకేకు తన ఓటమి భయం వెంటాడుతోందా?', 'అందరి జాతకం చెప్పే పీకేకు సొంత జాతకం అర్థం కావడం లేదా?' అన్న విమర్శలు వస్తున్నాయి. అయితే, తాను వ్యక్తిగతంగా పోటీ చేయకుండా పార్టీ నిర్మాణం, అభ్యర్థుల విజయంపైనే పూర్తిగా దృష్టి పెడతానని పీకే చెప్పడం వెనుక ఎన్నికల్లో ఓడిపోతే పరువుపోతుందన్న భయం వెంటాడుతుంది కావచ్చు అన్న చర్చ సాగుతోంది.

పీకే దృష్టిలో, తాను ఎక్స్-ఫ్యాక్టర్ కాదు, జన సురాజ్ పార్టీ గెలిచిన సీట్లే ముఖ్యమనే అభిప్రాయాన్ని బలంగా వినిపిస్తున్నారు. బిహార్‌లో మహాగఠ్‌బంధన్ లేదా ఎన్డీయేకు ప్రత్యామ్నాయం లేదన్న అభిప్రాయం కేవలం ఒక అభిప్రాయం మాత్రమే, వాస్తవం కాదని ఆయన వాదిస్తున్నారు. పార్టీ అభ్యర్థులు ఓడిపోతేనే, పార్టీ భవిష్యత్తు అంధకారంలో పడే ప్రమాదం ఉంది. అందుకే, గెలుపు - ఓటమిని కేవలం పీకే పోటీ చేశాడా లేదా అన్నదానితో ముడిపెట్టకుండా, పార్టీ విజయాన్ని ఒక సమిష్టి కృషికే ఆపాదిస్తున్నారు.

**'పీకే' వ్యూహంలో దాగున్న లక్ష్యం**

పీకే తన జన్ సురాజ్ యాత్ర ద్వారా బిహార్‌లో విద్య, ఆరోగ్యం, ఉపాధి వంటి కీలక సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్తున్నారు. ఆయన ఏ కూటమితోనూ పొత్తు పెట్టుకోబోనని స్పష్టం చేయడం, బిహార్ ఓటర్లు కులం, కుటుంబ పాలనకు భయపడి ఓటు వేసే 30 ఏళ్ల రాజకీయ శకం ముగిసిపోతోందని పేర్కొనడం ద్వారా కొత్త, కులరహిత ప్రత్యామ్నాయంగా జన సురాజ్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఇతర పార్టీలు తమ అభ్యర్థులను భయపెట్టి నామినేషన్లు విత్‌డ్రా చేయిస్తున్నాయని ఆయన ఆరోపించడం కూడా, తమ పార్టీ బలం పట్ల ఉన్న అపనమ్మకాన్ని సూచిస్తుంది.

మొత్తంగా, బిహార్ రాజకీయాల్లోని పాత తరం (లాలు-నితీష్) నుంచి ప్రజల దృష్టిని మళ్లించి, నూతన తరానికి అండగా నిలబడాలన్నది పీకే ప్రధాన లక్ష్యం నెరవేరేలా కనిపించం లేదు.. బీహార్ లో ఓడిపోతే పరువు పోతుందని.. భవిష్యత్తు ఉండదని.. వ్యూహకర్తగానూ కొనసాగలేనన్న భయం ఆయన మాటల్లో వ్యక్తమవుతోంది.

తన ఎన్నికల విజయాలను ఓటర్ల మనోభావాలను అంచనా వేసి అందించిన వ్యూహకర్త.. సొంతంగా స్థాపించిన పార్టీ విషయంలో ప్రకటించిన 150 %జం% 10 సీట్లు అనే ఈ విపరీతమైన లెక్క బిహార్‌లో ఆయన ఓటమిని ముందే ఒప్పుకున్న చర్చకు దారితీస్తోంది. ఎవరు నెగ్గుతారో .. ఎవరు ఓడుతారో ముందేచెప్పే ప్రశాంత్ కిషోర్ తన జాతకం ఏంటో చెప్పలేకపోతున్నాడా? అన్న డౌట్లు వస్తున్నాయి. అందరి జాతకం చెప్పే ప్రశాంత్ కిషోర్ తన జాతకం ఏంటో అర్థం కాని పరిస్థితి ప్రస్తుతం నెలకొంది. దేశంలోనే పాపులర్ వ్యూహకర్త.. సొంత బీహార్ లో ఏం 'పీకే'లేకపోతున్నాడా? అన్న విమర్శలు సోషల్ మీడియాలో వస్తున్నాయి.

# బీజేపీ, జేడీయూ ఇన్నేళ్లేం చేశాయి?

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 'ఇండియా' కూటమి విజయం సాధిస్తుందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ ప్రియాంక గాంధీ ధీమా వ్యక్తం చేశారు. బీహార్‌లో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించడానికి ముందు ఆమె పాట్నా విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ, ఎన్డీయే కూటమి ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేదని విమర్శించారు.

ఎన్డీయే ప్రభుత్వం కోటి ఉద్యోగాల హామీ గురించి మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, ఇన్నేళ్లు అధికారంలో ఉండి ఎందుకు నెరవేర్చలేదని ఆమె బీజేపీ, జేడీయూలను నిలదీశారు.

**బెగుసరాయ్‌లో తొలి ప్రచార సభలో ప్రియాంక గాంధీ విమర్శలు**

ఎన్నికల్లో గెలుపొందేందుకు ఎన్డీయే ప్రభుత్వం విభజన రాజకీయాలకు పాల్పడుతోందని ప్రియాంక గాంధీ ఆరోపించారు. బెగుసరాయ్‌లో తన తొలి ప్రచార సభలో ఆమె మాట్లాడుతూ, బీజేపీ నకిలీ జాతీయవాదాన్ని ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించలేక ఓట్ల చోరీకి పాల్పడుతోందని ధ్వజమెత్తారు. ఓట్ల తొలగింపు అనేది హక్కుల ఉల్లంఘనతో సమానమని ఆమె వ్యాఖ్యానించారు.

దేశాభివృద్ధికి బీహార్ ఎంతో తోడ్పడిందని, కానీ రాష్ట్రాభివృద్ధి విషయంలో మాత్రం వెనుకబడి ఉందని ఆమె అన్నారు. బీజేపీ నాయకులు నిత్యం గతం, భవిష్యత్తు గురించే మాట్లాడుతున్నారని, ప్రస్తుతం గురించి మాత్రం మాట్లాడటం లేదని విమర్శించారు. నెహ్రూ, ఇందిరాగాంధీలను విమర్శిస్తున్నారే తప్ప నిరుద్యోగం, వలసల గురించి పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. విభజన రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.

బీహార్‌లో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం లేదని, ప్రతిదీ ఢిల్లీ నుంచి నియంత్రిస్తారని ప్రియాంక గాంధీ అన్నారు. ఎన్డీయే పాలనలో పెద్ద ఎత్తున ప్రైవేటీకరణ జరుగుతోందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కొద్దిమందికే అప్పగించారని ఆరోపించారు.

# కాశీబుగ్గ ఆలయం ప్రభుత్వానికి చెందినది కాదు:
## దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఫ్యాక్ట్ చెక్

శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట దుర్ఘటనపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పందించారు. ఈ ఘటన పూర్తిగా ఆలయ నిర్వాహకుల వైఫల్యం వల్లే జరిగిందని ఆయన స్పష్టం చేశారు. సదరు ఆలయం ప్రభుత్వ దేవాదాయ శాఖ పరిధిలోనిది కాదని, అది ఒక ప్రైవేట్ దేవాలయమని కీలక విషయాలు వెల్లడించారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ, "కాశీబుగ్గలోని వెంకటేశ్వర ఆలయాన్ని హరిముకుంద్‌పండా అనే వ్యక్తి తన సొంత నిధులతో, తనకు చెందిన 12 ఎకరాల స్థలంలో నిర్మించారు. ఈ ఆలయం ప్రభుత్వ నిర్వహణలో కానీ, దేవాదాయ శాఖ ఆధీనంలో కానీ లేదు. ఇది పూర్తిగా ఒక ప్రైవేట్ వ్యవహారం" అని వివరించారు.ఆలయ సామర్థ్యానికి మించి భక్తులు రావడం వల్లే ఈ దుర్ఘటన చోటుచేసుకుందని ఆయన తెలిపారు. "ఆలయ సామర్థ్యం కేవలం 2,000 నుంచి 3,000 మంది మాత్రమే. కానీ, శనివారం ఏకాదశి కావడంతో ఒక్కసారిగా దాదాపు 25,000 మంది భక్తులు తరలివచ్చారు. ఇంత పెద్ద సంఖ్యలో భక్తులు వస్తున్నప్పుడు నిర్వాహకులు అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేయడంలో విఫలమయ్యారు. కనీసం ప్రభుత్వానికి లేదా పోలీసులకు కూడా సమాచారం ఇవ్వలేదు. ఈ నిర్లక్ష్యమే తొక్కిసలాటకు దారితీసింది" అని మంత్రి పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. మంత్రులు, అధికారులు ఘటనా స్థలంలో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని, క్షతగాత్రులను సమీప ఆసుపత్రులకు తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నామని ఆయన వివరించారు.

# ఏపీలో ఈ నెల 3 నుంచి ధాన్యం కొనుగోళ్లు...
# 48 గంటల్లోనే రైతులకు డబ్బులు

రాష్ట్రంలోని రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 2025%-%26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నవంబరు 3వ తేదీన ప్రారంభించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు.ధాన్యం విక్రయించాలనుకునే రైతులు సులభంగా తమ పేర్లను నమోదు చేసుకునేందుకు ఈసారి వాట్సాప్ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు మంత్రి తెలిపారు. రైతులు తమ ఫోన్ నుంచి 7337359375 అనే వాట్సాప్ నంబర్‌కు "%ఎ×%" అని సందేశం పంపడం ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవచ్చని సూచించారు.ఈ ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వం 51 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు నాదెండ్ల మనోహర్ వివరించారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 3,013 రైతు సేవా కేంద్రాలు, 2,061 ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేశామని చెప్పారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో సుమారు 10,700 మంది సిబ్బంది పాల్గొంటారని, రైతుల నుంచి ధాన్యం సేకరించిన 24 నుంచి 48 గంటల్లోనే వారి బ్యాంకు ఖాతాల్లోకి డబ్బు జమ అయ్యేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని భరోసా ఇచ్చారు.గత ఏడాది అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి పేర్కొన్నారు. "నాణ్యమైన గోనె సంచులు ముందుగానే సిద్ధం చేసుకోవాలి. తేమ శాతాన్ని నిర్ధారించే యంత్రాలు, రవాణా సౌకర్యాల విషయంలో సమస్యలు రాకుండా చూడాలి" అని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

నవంబర్ 3వ తేదీ సోమవారం పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని ఆరుగొలను గ్రామంలో మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారికంగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నారు.

## అమెరికా షట్ డౌన్.. 31 రోజుల్లో రూ. 62 వేల కోట్ల సంపద ఆవిరి

- మొదటి పేజీ తరువాయి

షట్‌డౌన్ ఇలాగే కొనసాగితే ఆర్థిక వ్యవస్థపై ఏ మేరకు ప్రభావం పడుతుందో కూడా బడ్జెట్ కార్యాలయం అంచనాలు విడుదల చేసింది. ఇప్పటికే షట్‌డౌన్ వల్ల 7 బిలియన్ డాలర్ల మేర సంపద ఆవిరైందని, ఆరు వారాలకు ఇది 11 బిలియన్ డాలర్లు, ఎనిమిది వారాలకు 14 బిలియన్ డాలర్ల మేర ఆర్థిక నష్టం జరుగుతుందని అంచనా వేసింది.ఆర్థిక వ్యవస్థ బలహీనంగా ఉందని, ఈ షట్‌డౌన్ వంటివి ఊహించిన దానికంటే అధిక సమస్యగా పరిణించవచ్చని మూడీస్ అనలిటిక్స్‌కు చెందిన మార్క్ జాండీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ షట్‌డౌన్ ప్రభావం చిన్నగా ప్రారంభమైనప్పటికీ, ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపించవచ్చని కేపీఎంజీ సంస్థలోని చీఫ్ ఎకనమిస్ట్ డయాన్ స్వాంక్ అన్నారు.1981 నుంచి అమెరికా ప్రభుత్వం 15 సార్లు మూతబడింది. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న 2018-19 మధ్య 35 రోజుల పాటు మూతబడింది. దేశ చరిత్రలో అది సుదీర్ఘ షట్‌డౌన్‌గా నిలిచింది. ప్రస్తుత షట్‌డౌన్ జాబ్ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కాశీబుగ్గ తొక్కిసలాటపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి... రూ.2 లక్షల పరిహారం

- మొదటి పేజీ తరువాయి

బాధాకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపిన ప్రధాని, బాధితులకు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ ఘటనపై స్పందించిన ప్రధాని మోదీ, "ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట అత్యంత బాధాకరం. తమ సన్నిహితులను, కుటుంబసభ్యులను కోల్పోయిన వారికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా,

ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (%ూవీచీ=ఖీ%) నుంచి రూ. 2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. గాయపడిన వారికి రూ. 50,000 ఆర్థిక సహాయం అందిస్తామని ప్రధాని కార్యాలయం వెల్లడించింది. ఆలయంలో జరిగిన ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

## కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట, 9 మంది భక్తుల మృతి

- మొదటి పేజీ తరువాయి

అధికారులను ఆదేశించినట్లు చంద్రబాబు తెలిపారు. స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాలని కోరినట్లు వివరించారు. ప్రస్తుతం ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. క్షతగాత్రులను సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కాశీబుగ్గలో తొక్కిసలాట ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి

- మొదటి పేజీ తరువాయి

ప్రాణనష్టం జరిగిందని... ఇది అత్యంత బాధాకరమని అన్నారు. కాగా, ప్రజావేదిక సభ వేదికగా కాశీబుగ్గ మృతులకు సంతాపంగా రెండు నిముషాల పాటు మౌనం పాటించారు. ఆలయ నిర్వాహకులు ముందుగానే పోలీసులకు చెప్పి ఉంటే భక్తులను క్యూలైన్లలో నియంత్రించేందుకు అవకాశం ఉండేదని చంద్రబాబు అన్నారు. ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## బీహార్ లో ఎన్నికల ప్రచారానికి మొంథా తుపాను దెబ్బ

- మొదటి పేజీ తరువాయి

కపోవడంతో హెలికాప్టర్లు ఎగిరే పరిస్థితి లేకపోయింది. దీంతో ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ప్రతిపక్ష నేత తేజస్వి యాదవ్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీ, నటుడు పవన్ సింగ్ వంటి పలువురు కీలక నేతలు తమ ప్రచార కార్యక్రమాలను రద్దు చేసుకోవాల్సి వచ్చింది. కొందరు నేతలు సభలకు భౌతికంగా హాజరుకాలేకపోయినా, మొబైల్ ఫోన్ల ద్వారా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. శనివారం సహర్సాలో జరగాల్సిన కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ర్యాలీ కూడా రద్దయింది. దీంతో ఆమె బచ్‌వారా అసెంబ్లీ నియోజకవర్గానికి రోడ్డు మార్గంలో వెళ్లి సభలో పాల్గొన్నారు.

ఈ తుపాను ప్రభావం కేవలం రాజకీయాలకే పరిమితం కాలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఖరీఫ్ పంటలకు, ముఖ్యంగా వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. కోత దశలో ఉన్న పంట దెబ్బతినడంతో దిగుబడిపై ప్రభావం పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వాతావరణ శాఖ ప్రకారం, శనివారం కూడా చాలా జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, ఈదురు గాలులు కొనసాగే అవకాశం ఉంది. అరారియా, కిషన్‌గంజ్, పూర్నియా ప్రాంతాలకు భారీ వర్ష సూచన జారీ చేశారు.

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా రాష్ట్రంలోని చాలా నగరాల్లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోయాయి. శనివారం బంకాలో అత్యధికంగా 27.4 డిగ్రీల సెల్సియస్, వాల్మీకి నగర్‌లో అత్యల్పంగా 20.6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పలుచోట్ల రోడ్లపై నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, అనవసర ప్రయాణాలు చేయవద్దని పరిపాలన యంత్రాంగం విజ్ఞప్తి చేసింది. ఆదివారం (నవంబర్ 2) నుంచి వాతావరణం క్రమంగా మెరుగుపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

## గత ప్రభుత్వ హయాంలో నా ఫ్యామిలీని టార్గెట్ చేశారు

- మొదటి పేజీ తరువాయి

అమరావతిలోని వీఐటీ యూనివర్సిటీ 5వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ కార్యక్రమంలో జస్టిస్ రమణ మాట్లాడుతూ, గత ప్రభుత్వ పాలనలో జరిగిన పరిణామాలను ప్రస్తావించారు. ఆ సమయంలో తనను మాత్రమే కాకుండా, చివరికి తన కుటుంబాన్ని కూడా టార్గెట్ చేశారని, వారిపై క్రిమినల్ కేసులు బనాయించారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ, న్యాయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.కాగా, రాజధాని అమరావతి నిర్మాణం రైతుల కష్టం, త్యాగాల పునాదులపై జరుగుతోందని జస్టిస్ రమణ అన్నారు. దేశ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఒక రాజధాని కోసం ఇంత సుదీర్ఘంగా పోరాటం చేసిన ఘనత అమరావతి రైతులదేనని కొనియాడారు. కష్టకాలంలో న్యాయ వ్యవస్థపై రైతులు నమ్మకం ఉంచినందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.శనివారం వీఐటీ యూనివర్సిటీలో 5వ స్నాతకోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జస్టిస్ ఎన్వీ రమణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు.

# కూటమి నాయకుల సమక్షంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 1:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం సంకాడ పంచాయతీ పరిధిలోని పెద్ద జడుమూరు, చిన్న జడుమూరు గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం కూటమి నాయకుల సమక్షంలో సక్రమంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సంకడ పంచాయతీ టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవింద రావు, యూనిట్ ఇంచార్జి మామిడి చంటిబాబు, ట్రెజరర్ దేశగిరి సంజీవ్ రావు, పేసా కార్యదర్శి, ఊలం బాబురావు పాల్గొన్నారు. అలాగే సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ చిలకమ్మ, మహిళా పోలీస్ అరుణకుమారి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



పెన్ పవర్ ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# ధర్తీ ఆభా భగవాన్ బిర్సా ముండా 150వ జయంత్యుత్సవాలుని విజయవంతం చేయాలి





**పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్**

**పాడేరు,పెన్ పవర్, నవంబర్ 01 :** జన్ జాతీయ గౌరవ్ దివస్ కార్యక్రమంలో భాగంగా గొప్ప గిరిజన వీరుడు , స్వాతంత్ర్య సమరయోధుడు ధర్తీ ఆభా భగవాన్ బిర్సా ముండా 150వ జయంత్యుత్సవాలుని నవంబర్ ఒకటి నుండి పదిహేను వరకు అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉన్నటువంటి మూడు ఐటిడిఏ పరిధిలో ఘనంగా జరుపుకోనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో గిరిజనుల సేవలను, త్యాగాలను గౌరవించడం ఈ జయంత్యుత్సవాల ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఐటిడిఏ పాడేరు నుండి కాఫీ హౌస్ వరకు కార్నివాల్ ను ప్రారంభించారు. పండగ వాతావరణంలో జరిగిన ఈ కార్నివాల్ లో గిరిజన సంస్కృతి , సాంప్రదాయాలను ప్రతిబింబించే విధముగా ధింసాలు, కోలాటాలు గిరిజన కళాకారులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకొన్నాయి. అనంతరం ఐటిడిఏ కాఫీ హౌస్ నందు ధర్తీ ఆభా భగవాన్ బిర్సా ముండా 150వ జయంత్యుత్సవాలును జ్యోతి ప్రజ్వలన చేసి , బిర్సాముండా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ప్రారంభించారు. ఈ కార్యక్రమములో మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య%శీ% కోసం అలుపెరగని పోరాటం చేసిన గిరిజన ముద్దు బిడ్డ బిర్సా ముండా అని కొనియాడారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధులు , గిరిజన సాంఘీక సమస్యలపై పోరాడిన సంఘసంస్కర్తల యొక్క విజయాలు , విజయగాథలు కనుమరుగు అయ్యిపోకుండా గిరిజన సమాజ అభివృద్ధికి , ఆ జ్ఞానాన్ని భవిష్యత్తు తరాలకు అందించాలన్నదే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. దేశములోనే మొట్టమొదటగా మన రాష్ట్రంలో ఐటిడిఏ అనే విధానమును తీసుకువచ్చి ప్రభుత్వం గిరిజనులు అభివృద్ధికి, వారి బంగారు భవిష్యత్తుకి బాటలు వేస్తుందన్నారు. మన గిరిజన అభివృద్ధి విధానాలను, పథకాలను, సేంద్రియ వ్యవసాయ పద్ధతులను దేశములో ఉన్న పక్క రాష్ట్రాలు అవలంబిస్తున్నాయన్నారు. ఇక్కడ ఉన్న గిరిజన సాంప్రదాయాలను, ఆచారవ్యవహారాలను, కాపాడుకోవాల్సిన భాద్యత ప్రజా ప్రతినిధులు , అధికారులు , ప్రజలగా మనపై ఉందన్నారు. గిరిజనల అభివృద్ధికి ప్రభుత్వం అనేక ప్రత్యేక సంక్షేమ పథకాలు పీయం జన్ మన్, పీయం జుగా లాంటివి చేపడుతుందని ఆరోగ్యం , విద్య , వ్యవసాయం , రోడ్లు , విద్యుత్ , మంచి త్రాగునీరు , పౌష్టికాహారం , మొబైల్ కనెక్టివిటీ , ఇంటర్నెట్ , గృహాల నిర్మాణం కొరకు వేల కోట్లు ఖర్చు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ ప్రాంత ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అధియోగి కర్మయోగి అభియాన్ పథకము ద్వారా జిల్లాలో 521 గ్రామాలకు గ్రామ అభివృద్ధి ప్రణాళికలకు, మౌళిక వసతులు , ఆర్థిక సామజిక అభివృద్దికి, నాయకత్వ లక్షణాలు పెంపొదించడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని , ఇంకా జిల్లలో 800 గ్రామాలను ఈ పదకములో పరిగణనలోకి తీసుకొంటుందని, ఆ ప్రక్రియలో జిల్లాకు జాతీయ అవార్డ్ లభించిందన్నారు . జన్ జాతీయ6 గౌరవ్ దివస్ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు , అధికారులు , ప్రజలు పాల్గొని జిల్లలో విజయవంతం చేయాలి అని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ , ఐ టి డి ఏ పి వో తిరుమణి శ్రీ పూజ , ట్రైకార్ చైర్మన్ కె. కృష్ణ రావు , కాఫీ బోర్డు చైర్మన్ బొర్రా నాగరాజు , పీయమ్ యూ నాగరాజు, పాడేరు ఐ టి డి ఏ ఏ పి వో వెంకటేశ్వర్లు , పాడేరు ఐ టి డి ఏ పరిపాలన అధికారిణి హేమలత పలు శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భాగస్వామ్య సదస్సు వేడుకలకు విశాఖ సిద్ధం పార్కుల అభివృద్ధిపై కలెక్టర్ దృష్టి

**భాగస్వామ్య సదస్సు నేపథ్యంలో పార్కులు, బీచ్ ప్రదేశాల పర్యటన**





**విశాఖ, దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 01:** రాబోయే ప్రపంచ స్థాయి భాగస్వామ్య సదస్సు సందర్భంగా నగరంలోని పర్యాటక ప్రాంతాలను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూచించారు. దేశ, విదేశాల నుంచి ప్రముఖులు, ప్రతినిధు లు సదస్సుకు విచ్చేయనున్న నేపథ్యంలో విశాఖ అందాలను ప్రతిబింబించే విధంగా పార్కులు, బీచ్ ప్రాంతాలు మెరుగుపరచాలని ఆయన అధికారులను ఆదేశించారు. శనివారం గాలా డిన్నర్‌కు అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేయడం కోసం కలెక్టర్ ఉడా పార్క్, ఎంజీఎం పార్క్, సీ హారియర్స్, టీయూ142 మ్యూజియం, సబ్‌మెరైన్ మ్యూజియం, తెన్నేటి పార్క్ లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పార్కులలో పార్కింగ్ సౌకర్యాలు, సాంస్కృతిక కార్యక్రమాల వేదికలు, భోజన వసతులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పర్యాటకులకు మరింత సౌకర్యంగా ఉండేలా పార్కులలో మరమ్మతులు, లైటింగ్, పచ్చదనం పెంపు, సుందరీకరణ పనులను తక్షణమే చేపట్టాలని ఆయన సూచించారు. విశాఖప ట్నం నగర ప్రతిష్టకు అనుగుణంగా ప్రతి ప్రదేశం శుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉండేలా చూడాలి" అని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ స్పష్టం చేశారు.

ఈ పర్యటనలో వీఎంఆర్డీఏ సీఈ వినయ్ కుమార్, ఎస్ఈ భవానీ శంకర్, సెక్రటరీ మురళీ కృష్ణ, డీఎఫ్వో శివాని తదితర అధికారులు పాల్గొన్నారు.

# రింతాడ బాలికల పాఠశాలను సందర్శించిన ఏఎస్పీ నవ జ్యోతి మిశ్రా





**విద్యార్థినులతో ముచ్చటించిన ఏఎస్పి -చదువుపై దృష్టి పెట్టాలని సూచన**

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 1:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడా పంచాయతీ కేంద్రంలోని జిటిడబ్ల్యూ ఆశ్రమ బాలికల పాఠశాలను చింతపల్లి ఏఎస్పీ నవ జ్యోతి మిశ్రా శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినులతో ముచ్చటిస్తూ, భవిష్యత్తులో ఎవరు ఏం కావాలనుకుంటున్నారు అని అడిగి తెలుసుకున్నారు. పలువురు విద్యార్థినులు తమ తమ లక్ష్యాలను ఏఎస్పీకి వివరించగా, ఆయన వారిని అభినందించారు. తదుపరి, విద్యార్థినులకు వైద్య సదుపాయాలు, వసతి సౌకర్యాలు సక్రమంగా లభిస్తున్నాయా లేదా అని కూడా ఆయన ఆరా తీశారు. అనంతరం, ఇటీవల పాఠశాల నుండి బయటకు వెళ్లిన బాలికలతో ప్రత్యేకంగా మాట్లాడి వారి నుంచి వివరాలు సేకరించారు. ఏఎస్పీ నవ జ్యోతి మిశ్రా మాట్లాడుతూ, "విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో స్థిరపడాలి. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎటీడబ్ల్యూఓ జయ నాగలక్ష్మి, గూడెం కొత్త వీధి ఎస్సై సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

# సింహాచల నిత్య అన్నప్రసాద నిధికి విరాళం



**సింహాచలం, పెన్ పవర్, నవంబర్ 1 :** శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానం, సింహాచలంలో నిత్య అన్నప్రసాద పథకానికి విశాఖపట్నం భక్తులు ఉదారంగా విరాళాలు అందిస్తూ తమ భక్తిశ్రద్ధలను వ్యక్తం చేసుకున్నారు. ఈ భక్తిపరమయిన సేవలో భాగంగా, విశాఖపట్నం మురళీనగర్‌కు చెందిన బొడ్డు భగవాన్ పాత్రుడు, దంపతులు నిత్య అన్నప్రసాద నిధికి రూ.ఒక లక్షా నూట ఆరు రూపాయలు విరాళంగా సమర్పించారు. ఈ విరాళం చెక్కును దంపతులు ప్రోటోకాల్ పర్యవేక్షణ అధికారి సునీల్‌కుమార్కి ప్రోటోకాల్ కార్యాలయంలో భక్తిశ్రద్ధలతో అందజేశారు. ఈ సందర్భంగా వారు నిత్య అన్నప్రసాద పథకంలో శాశ్వత దాతలుగా నమోదయ్యారు. తరువాత దాత దంపతులు స్వామివారి దర్శనం చేసుకొని ఆశీర్వాదాలు పొందారు. ఆలయ పర్యవేక్షణ అధికారి కె.వెంకటేశ్వరరావు దంపతులకు స్వామివారి ప్రసాదాలు మరియు శేష వస్త్రం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజూ వేలాది మంది భక్తులకు అందించే నిత్య అన్నప్రసాద సేవకు భక్తుల సహకారం అత్యంత విలువైనది. బొడ్డు భగవాన్ పాత్రుడు దంపతుల దాతృత్వం అనేకమందికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డు పెట్టండి లేదా పిల్లల పార్కుగా మార్చండి స్థానికుల



ప్రభుత్వ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తికి అప్పగించే యత్నం

అంబేద్కర్ విగ్రహం తొలగించిన ప్రాంతంలో పిల్లల పార్క్ లేదా అంబేద్కర్ భవనం నిర్మించాలంటున్న స్థానిక ప్రజలు

ప్రభుత్వ స్థలంలో స్థానిక పెత్తనమేమిటి ! ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డు పెట్టాలంటున్న స్థానికులు

పెన్ పవర్

అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించిన అంబేద్కర్ వారసులు

**ప్రభుత్వ స్థలంతో అధికారుల ఆటలు**

**ప్రభుత్వ స్థలాన్ని కాపాడడంలో అధికారుల అలసత్వం పై స్థానికుల మండిపాటు**

**ప్రభుత్వ స్థలంలో స్థానిక పెత్తనమేమిటి !అంటున్న ప్రజలు**

**విశాఖ తూర్పు పెన్ పవర్ విశాఖపట్నం నవంబరు 01:** జీవీఎంసీ జోన్ 2 పరిధి 13 వ వార్డు రామకృష్ణాపురంలో అంబేద్కర్ విగ్రహం తొలగించన అంబేద్కర్ వారసులు"పెన్ పవర్ దినపత్రికలో వార్త ప్రచురించిన సంగతి తెలిసినదె.స్థానికులు కొందరు అంబేద్కర్ విగ్రహం తొలగించిన విషయం తెలిసిందే,, కానీ విగ్రహం తొలగించిన ప్రాంతంలోనే అంబేద్కర్ విగ్రహ పునర్ ప్రతిష్ట చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.ఆ స్థలం అమ్మకం చేశారా లేక వేరే వ్యక్తికి కట్టబెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారా !అనేదానికి అంబేద్కర్ విగ్రహం అక్కడనుండి యధా స్థానంలో ఏర్పాటు చేయకపోవడంపై అనుమానాలు వాస్తవమే అని దానికి బలం చేకూరుతుంది. ప్రభుత్వ స్థలం ప్రభుత్వం స్వాధీనపరచుకోవడానికి కాలయాపనం దేనికి అంటూ ప్రజలు అధికారుల తీరునుప్రశ్నిస్తున్నారు అంబేద్కర్ విగ్రహం తొలగించిన ప్రాంతంలో పిల్లలు ఆట స్థలం పార్కు లేదా అంబేద్కర్ భవనాన్ని నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ స్థలాన్ని స్వాధీన పరుచుకుని స్థలములో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని బి ఆర్ టి ఎస్ రోడ్డు కు అనుకుని ఉన్న స్థలం కావడంతో లక్షలు విలువ చేసే ఆ స్థలం పై పెద్దలు కన్ను పడడం, స్థలం పరుల పాలు కాకుండా ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని ప్రజల అవసరాల మేరకు ప్రాంతాన్ని ఉపయోగించాలని ప్రభుత్వ స్థలం పరుల పనులు కాకుండా కాపాడాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.





## మత్స్యకారులకు నిత్యావసరాలు పంపిణీ చేసిన కూటమి నాయకులు





**గాజువాక:పెన్ పవర్, నవంబర్ 01:**గంగవరం పల్లిపాలెంలో కూటమి ప్రభుత్వం పేదలకు రేషన్ పంపిణీ చేసింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న విశాఖ డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, బాజపా రాష్ట్ర మీడియా పేనలిస్ట్ మరియు గాజువాక ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు టిడిపి నాయకులు పెదగంట్యాడ తహసీల్దార్ ఆమని , ఏఎస్ఓ టి. కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొంథా తుఫాను కారణంగా చేపల వేటకు వెల్లని మత్స్యకారులను గుర్తించి కూటమి ప్రభుత్వం తరపున టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు మరియు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు సూచనలు మేరకు ఒక్కో కుటుంబానికి యాభై కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, ఉల్లిపాయలు, పంచదార,నూనె,బంగాళదుంపలు వంటి నిత్యావసరాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో పదమూడు వేల మందికి ఉచితంగా రేషన్ పంపిణీ చేసామని తెలిపారు. అనంతరం పలువురు వృద్ధులకు నాలుగు వేల రూపాయల చొప్పున ఫించన్ నగదు అందజేశారు. కార్యక్రమంలో మొల్లి పెంటి రాజు, పేర్ల అప్పారావు, గరికిన మాధవి,అమ్మోరు, ముసలయ్య , శంకరరావు, కోవిరి హరికృష్ణ, కోన చిన అప్పారావు, జ్యోతి రెడ్డి, కోవిరి పెంటయ్య, మాధవ్, పెదప్పయ్య,కదిరి పోలరాజు,తదితరులు పాల్గొన్నారు.

## గూడెం కొత్త వీధిలో ఎంపీటీసీ చేతుల మీదుగా పించన్ పంపిణీ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 1:**అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడెం కొత్త వీధి ఎంపీటీసీ, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు రిమెల రాజేశ్వరి ఆధ్వర్యంలో అర్హులైన వారికి పింఛన్లు పంపిణీ చేశారు. ఎంపీటీసీ రాజేశ్వరి ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ప్రతినెల మొదటి రోజునే మండలంలో కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ చేయడం ఆనందదాయకం" అని పేర్కొన్నారు. ఇంకా, అర్హులై ఉండి పింఛన్ అందుకోని వారు తమ తమ సచివాలయాలను సంప్రదించి దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. పింఛన్ పంపిణీ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనప్పటికీ వెంటనే తమకు సమాచారం అందజేయాలని,ఆ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పింఛన్ పొందిన లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 87వ వార్డ్ లో అరుహ్యులందరకి పెన్షన్ పంపిణి కార్యక్రమం

ముఖ్య అతిధులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాధం






**గాజువాక: పెన్ పవర్, నవంబర్ 01:**అర్హులైనటువంటి లబ్ధిదారులకు స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందజేయడం ఓ మంచి కార్యక్రమం అని పెన్షన్ పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాధం అన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒకటో తారీఖున అర్హులకు పెన్షన్ పంపిణీ చేయాలన్న మంచి ఆలోచనలో భాగంగా 87వ వార్డు పరిధిలో ఉదయం 06:00 గంటల నుండి సచివాలయం సిబ్బందితో లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయడం వల్ల.ప్రజలు ఆనందం వ్యక్తం చేయడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లా రాము, బొడ్డేటి సత్తిబాబు, కదుపుట్ల శ్రీను, బొడ్డేటి దేముళ్ళు, శ్రీను, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏకాదశి సందర్భంగా లక్ష తులసి పూజ





**గాజువాక : పెన్ పవర్, నవంబర్ 01:**జీవీఎంసీ 65 వ వార్డు పరిధి వాంబే కాలనీ గరుడాద్రి కొండపై కొలువుదీరిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం పురస్కరించుకొని ఉదయం 5 గంటల నుండి లక్ష తులసి పూజా కార్యక్రమాలు భక్తులచే ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో స్వామివారి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలు మాట్లాడుతూఏకాదశి అంటే చంద్ర మాసం ప్రకారం పక్షానికి పదకొండవ రోజు. ఈ రోజున భక్తులు ఉపవాసం ఉంటారు మరియు దీనిని హిందూ మరియు జైన మతాలలో ఒక ముఖ్యమైన ఆధ్యాత్మిక రోజుగా పరిగణిస్తారు. ఈ ఏకాదశి ఉపవాసం విష్ణువుకు అంకితం చేయబడింది మరియు దీన్ని ఆచరించిన వారికి పాపాలు తొలగిపోతాయని నమ్మకం. ఉత్తరాంధ్రలో ఉత్తర ద్వారంలో వెలసిన రెండవ ఆలయముగా గరుడాద్రి కొండపై వెలిసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయం కార్తీక మాసం ఏకాదశి సందర్భంగా లక్ష తులసి పూజ స్వామి వారికి వేద పండితులతో నేతృత్వంలో ఎంతో అద్భుతంగా పూజ కైకర్యాలు ఆలయ ప్రధాన అర్చకులు అడపాల నరసింహ ఆచార్యులు చేనిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు అన్నప్రసాదం వితరణ జరిగింది. లాభాల దుర్గాప్రసాద్ భవాని వారి బృందం అన్నమయ్య కీర్తనలపన జరిగినది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, భవాని మాల ధారణ చేసిన భక్తులు ఆలయ సేవకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమల్లో ముందంజలో కూటమి ప్రభుత్వం: జిసిసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్





**పాడేరు,పెన్ పవర్,నవంబర్ 1:**అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం పాడేరు పంచాయతీ ముల్లుమెట్ట గ్రామంలో రాష్ట్ర జిసిసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఆయన వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పెన్షన్లు పంపిణీ చేశారు. గ్రామస్తులతో మాట్లాడి గ్రామ సమస్యలను తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వర్గీయ ఎన్టీ రామారావు ఆవిష్కరించిన సంక్షేమ భావజాలాన్ని కొనసాగిస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం సంక్షేమ పథకాలను బలంగా అమలు చేస్తోందని తెలిపారు.
ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులకు 4,000, వికలాంగులకు 6,000, ఒంటరి మహిళలకు 4,000, సికిల్ సెల్ రోగులకు 10,000, పెరాలిసిస్ రోగులకు 15,000, వితంతువులకు 4,000 పెన్షన్ అందజేస్తోందని ఆయన పేర్కొన్నారు.
అలాగే, గత ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం నిర్లక్ష్యానికి గురయ్యాయని, కూటమి ప్రభుత్వమే అభివృద్ధి%-%సంక్షేమాలను సమతుల్యంగా అమలు చేస్తోందని అన్నారు.
త్వరలో నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడతుందని తెలిపారు. ప్రతి కుటుంబ ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జిసిసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావు, ఎంపీటీసీ గుడెపు ఉషారాణి, క్లస్టర్ ఇంచార్జ్ రమేష్ నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు భవాని రాము, దారేల సర్పంచ్ పాండు రంగ స్వామి వైస్ సర్పంచ్ బూరెడ్డి రాము కొణతాల ప్రశాంత్ ఈఓ పి ఆర్ డి రమేష్ అచ్చి బాబు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను బాధిత మత్స్యకారులకు ఆర్థిక భరోసా

బియ్యం నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 01 :**తుఫాను ప్రభావంతో వేట నిషేధం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచింది. దక్షిణ నియోజకవర్గం 34వ వార్డులో మత్స్య కారులకు 50 కిలోల బియ్యం, నిత్యావసర సరు కుల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారుల చేతుల మీదుగా సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల పక్షపాతి ప్రభుత్వం అని మళ్లీ రుజువైం ది. తుఫాను కారణంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందుగానే అన్ని శాఖలు సమన్వయంతో పనిచేశాయి. ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం, అని అన్నారు.
తుఫాను సమయంలో నిరంతరం పర్యవేక్షణ చేసి, నష్టనివారణ చర్యలు చేపట్టిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మరియు సంబంధిత శాఖాధికారులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎఎస్ఓ శ్రీహరి, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేస్తున్న %టుణ్రూ% పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ బుద్ధ జ్యోతి కిరణ్



**పాడేరు,పెన్ పవర్,నవంబర్ 1:**తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టత్మకంగా తీసుకున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో భాగంగా తెలుగుదేశంపార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి మేడం ఆదేశాలమేరకు పాడేరు పంచాయతీలో 13వ వార్డుపరిధిలో టిఐటీడీపి నియోజకవర్గ ఇంచార్జ్ బుద్ధ జ్యోతి కిరణ్ పాల్గొని పెన్షన్ పంపిణీ చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ యువనాయకులు కూడా రాజేష్, సున్నం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## దివంగత మాజీ ఎమ్మెల్యే సోమ కుమారుడు సురేష్ కుమార్‌కు ఫోన్ లో శుభాకాంక్షలు, ఇచ్చిన మాట నెరవేర్చిన చంద్ర బాబు: జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



**పాడేరు,పెన్ పవర్, నవంబర్ 1:**దివంగత మాజీ ఎమ్మెల్యే సీవేరి సోమ గారి కుమారుడు సురేష్ కుమార్ కారుణ్య నియామకం ద్వారా డిప్యూటీ తహసీల్దార్ హోదాలో నియమితులైన సందర్భంగా, రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్, మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ, సీవేరి సోమ గారు ప్రజల కోసం పనిచేసిన నాయకుడని, ఆయన సేవా స్ఫూర్తిని సురేష్ కొనసాగించడం గిరిజన సమాజానికి గర్వకారణమన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీకు అనుగుణంగా సోమ కుటుంబానికి న్యాయం కావడం సంతోషకరమని తెలిపారు. ఇచ్చిన మాట నెరవేర్చిన చంద్ర బాబు నాయుడు అని సోమ కుటుంబాన్ని ఆదుకున్నందుకు చంద్ర బాబు నాయుడు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు.
సురేష్ కుమార్ ప్రజలకు సేవ చేస్తూ నిబద్ధతతో పనిచేసి ప్రజావిశ్వాసాన్ని నిలబెట్టాలని, గిరిజన యువత అభివృద్ధికి ప్రేరణగా నిలవాలని ఆకాంక్షించారు.

# తుపానుపై అప్రమత్తతతో నష్టం తగ్గించాం గంటా శ్రీనివాసరావు





ప్రజా సేవలో సాంకేతిక వినియోగం కీలకం భీమిలి ఎమ్మెల్యే

**భీమిలి, పెన్ పవర్, నవంబర్ 01 :** మొంథా తుపాను ప్రభావాన్ని తగ్గించడంలో అధికార యంత్రాంగం సమష్టిగా కృషి చేయడం ప్రశంసనీయమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీని వాసరావు అన్నారు. తోట వీధి సచివాల యంలో తుపాను బాధితులకు నిత్యావసరాలను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రకృతి విపత్తులను ఎవ్వరూ ఆపలేరని, కానీ సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో నష్టాన్ని తగ్గించగలగడం రాష్ట్ర ప్రభుత్వ ప్రతిభకు నిదర్శనమని తెలిపారు. తుపాను సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లు నిరంతరం అధికారులను అప్రమత్తం చేయడం వల్లనే పెద్ద నష్టం జరగలేదన్నారు. హుద్‌హుద్, తిత్లీ వంటి తుపానుల సమయం లో చంద్రబాబు చేసిన సేవలను విశాఖ ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారన్నారు. తుపాను రాత్రి పెదనాగమయ్యపాలెం ముంపు ప్రాంత ప్రజలను రాత్రి 12 గంటలకు తుపాను షెల్టర్‌కు తరలించామని, దాంతో ప్రాణనష్టం తప్పిందని పేర్కొన్నారు. పద్మనాభం మండలం మద్ది పంచా యతీ పరిధిలోని తునిపాలెం గ్రామానికి చెందిన 13 ఏళ్ల బాలిక కాళ్ల ధనుశ్రీ నీటిలో మునిగి మృతి చెందడం తనను తీవ్రంగా కలచివేసిందని చెప్పారు. భీమిలి, ఆనందపురం, పద్మనాభం, విశాఖ రూరల్ మండలాల్లో 3,000 మందికి పైగా తుపాను బాధితులకు బియ్యం, నూనె, పంచదారతో పాటు ఆరు రకాల నిత్యావసరాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అనంతరం పెన్షన్లను కూడా అందజేశారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, ఎమ్మార్వో రామారావు, కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, గంటా అప్పలకొండ, పార్టీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, గాడు వెంకటప్పడు, గొలగాని నరేంద్ర, వై. అనిల్ ప్రసాద్, గరికిన కింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నాలుగు లక్షల ఆర్థిక సాయం





**పద్మనాభం,పెన్ పవర్, నవంబర్ 01 :** మద్ది గ్రామపంచాయతీ పరిధిలోని తుని పాలెం గ్రామానికి చెందిన బాలిక కాళ్ల ధనుశ్రీ గెడ్డ వాగు లో జారి మృతిచెందిన విషాద ఘటనపై ప్రభు త్వం స్పందించింది. శనివారం స్థానిక ఎమ్మెల్యే ఘంటా శ్రీనివాసరావు స్వయంగా మృతురాలి ఇంటికి చేరుకుని తల్లిదండ్రులను పరామర్శిం చారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ 4 లక్షల ఆర్థిక సాయం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కుటుంబం ఇక భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదా లకు గురి కాకుండా సురక్షిత గృహంలో నివసిం చాలన్నారు. ప్రస్తుతం వారు రేకులతో కట్టిన తాత్కాలిక గుడిసెలో ఉండటం గమనించి, వెంటనే ఆ గుడిసెను తొలగించి పక్కనే పక్కా గృహం నిర్మించుకునేలా సూచనలు ఇచ్చారు.

గృహ నిర్మాణానికి అవసరమైన చర్యలు తక్షణ మే చేపట్టాలని ఎంపీడీవో కె. రూపేష్, తహసీల్దా ర్ ఆనందరావు, గృహనిర్మాణ శాఖ అధికారుల కు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి మాజీ అధ్య క్షులు కె. నగేష్ కుమార్, మండల తెలుగు యువత అధ్యక్షుడు కేవీ సత్యనారాయణ, టిడిపి మండల అధ్యక్షుడు కె. రమణ తదితరులు పాల్గొన్నారు.

# కాశీబుగ్గ తొక్కిసలాటపై కేకే రాజు ఆవేదన

ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆరోపణ



**విశాఖ దక్షిణం,పెన్ పవర్, నవంబర్ 01 :** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన భక్తుల తొక్కిస లాట ఘటనలో పది మంది దుర్మరణం చెంద డంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషాద ఘటనకు ప్రభుత్వ నిర్లక్ష్యమే మూలకారణమని ఆయన తీవ్రంగా విమర్శించా రు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇలాంటి ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయి. ఇది పాలకుల వైఫల్యానికి నిదర్శనం అని కేకే రాజు వ్యాఖ్యానించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్ర మాలు జరుగుతాయని ముందుగానే ప్రభుత్వ ఇంటెలిజెన్స్ విభాగానికి సమాచారం ఉండాలని, భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని తగిన భద్రతా ఏర్పాట్లు చేయాల్సి ఉన్నప్పటికీ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహించారని ఆయన మండిపడ్డారు. తిరుపతి, సింహాచలం ఆలయాల్లో జరిగిన సంఘటనల తర్వాత కూడా ప్రభుత్వం పాఠం నేర్చుకోలేదని, ఇప్పుడు కాశీబుగ్గలో పునరావృతమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన భక్తుల కుటుంబాలను ప్రభుత్వం తక్షణమే ఆర్థికంగా ఆదుకోవాలని కేకే రాజు డిమాండ్ చేశారు.

# బిర్సా ముండా 150వ దినోత్సవ వేడుకలు.





- స్వాతంత్ర పోరాటంలో గిరిజనుల పాత్ర కీలకం
- బ్రిటిష్ పోరాటంలో గిరిజన బిర్సా ముండ త్యాగఫలమే ఈనాటి స్వతంత్రం,ఫలం.
- శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ తోక జగదీశ్వరి.

**గుమ్మలక్ష్మీపురం నవంబర్ 01 పెన్ పవర్.** స్వాతంత్ర పోరాటంలో గిరిజన నాయకుల,ప్రజలదే కీలక పాత్రని ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసన సభ్యులు తోయక జగదీశ్వరి అన్నారు. నవంబర్ 1నుండి 15 వరకు జరిగే జన్ జాతీయ గౌరవ దినోత్సవం కార్యక్రమంలో స్వతంత్ర సమరయోధుడు బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను శనివారం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ అధ్యర్యంలో గిరిమిత్ర భవనంలో శనివారం నాడు నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారితో పోరాటాలు చేసిన వాళ్లలో మన గిరిజనులు ఉండటం మనకెంతో గర్వకారణమని గిరిజనులు స్వేచ్ఛగా,స్వతంత్రంగా ఉండడానికి గల ముఖ్య కారణం బిర్సా ముండా అని తెలిపారు. గిరిజనుల కోసం ఆయన చేసిన పోరాటమే ఈనాడు గిరిజన జాతి గుర్తింపు కలిగి జీవిస్తుందని పేర్కొన్నారు. ప్రతీ మండలంలోనూ బిర్సా ముండా జయంతి వేడుకలను నిర్వహించాల్సిన అవసరం ఉందని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన సంక్షేమం కోసం కృషి చేస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. పార్వతీపురం శాసన సభ్యులు బోనెల విజయ చంద్ర మాట్లాడుతూ మానవజాతి మనుగడలో మూలం ఆదివాసీలేనని. బ్రిటిష్ వారు భరతదేశాన్ని పాలించే రోజుల్లో గిరిజన ప్రజలను హీనంగా చూసేవారని,గిరిజనుల ఆస్తులను,మానప్రాణాలను హరించే బ్రిటిష్ వారి నుండి గిరిజనుల ఏకతాటిపై తీసుకువచ్చి వారి మానప్రాణాలను కాపాడిన గొప్ప నాయకుడు బిర్సా ముండా అని తెలిపారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని,బిర్సా ముండా ఆత్మస్ఫూర్తి దిశగా గిరిజనుల ఆర్థిక,సామాజిక స్థితి మెరుగుపరచడానికి మరింత కృషి చేస్తామని శాసన సభ్యులు విజయ చంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మరియు ఇంచార్జి గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి సి. యశ్వంత్ కుమార్ రెడ్డి,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ,బిర్సా ముండా భారత స్వాతంత్ర్య పోరాటం చరిత్రలో ఒక స్ఫూర్తిదాయకమైన నాయకుడని కొనియాడారు. గిరిజనుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం,త్యాగం మనందరికీ ఆదర్శప్రాయమైందని,యువత ఆయన ఆత్మస్ఫూర్తిని అవలంబించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. బిర్సా ముండా త్యాగం,గిరిజన హక్కుల కోసం చేసిన పోరాటం యువతకు స్ఫూర్తి. ఆయన ఆదర్శాలను అనుసరించాలని సూచించారు. జిల్లాలో అనుకోని సంఘటన జరగడం బాధాకరమని, విద్యార్థుల తల్లిదండ్రులు సహకారం చాలా గొప్పదని అన్నారు. అనంతరం ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,శాసన సభ్యులు,జాయింట్ కలెక్టర్,గిరిజన సంఘ నేతలు బిర్సా ముండా చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించారు. ముందుగా బిర్సా ముండా జయంతి సందర్భంగా పార్వతీపురం ఆర్టిసి కాంప్లెక్స్ నుండి ఐటిడిఎ కార్యాలయం వరకూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ధర్మ చంద్రా రెడ్డి,రాష్ట్ర గిరిజన సంక్షేమ సంస్థ సభ్యులు తేజోవాణి, కొప్పల వెలమ డైరెక్టర్ గొట్టాపు వెంకట నాయుడు,గిరిజన సంఘ నాయకులు,విద్యార్థులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అప్రమత్తతతో రింతాడ హస్టల్ బాలికలు సురక్షితం

పిర్యాదు అందిన కొద్ది గంటల్లోనే ముగ్గురు మైనర్ బాలికలను గుర్తించిన పోలీసులు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,నవంబర్ 1:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ జిటిడబ్ల్యూ బాలికల హాస్టల్ నుండి మిస్సైన ముగ్గురు మైనర్ బాలికలను పోలీసులు వేగవంతమైన చర్యలతో సురక్షితంగా గుర్తించారు. గూడెం కొత్త వీధి ఎస్సై సురేష్ వివరాల ప్రకారం, అక్టోబర్ 31 వ తేదీ సాయంత్రం సుమారు 5:30 గంటల సమయంలో చింతపల్లి ఏఎస్పీకి రింతాడ జిటిడబ్ల్యూ బాలికల హాస్టల్ నుండి ముగ్గురు బాలికలు కనిపించడం లేదన్న సమాచారం అందింది. సమాచారం మేరకు జి.కె. వీధి ఎస్సై సురేష్ తన సిబ్బందితో కలిసి హాస్టల్‌కి చేరుకుని విచారణ ప్రారంభించారువిచారణలో, అక్టోబర్ 30న ఉదయం 6:30 నుంచి 7:00 గంటల మధ్య, 8వ తరగతిలో చదువుతున్న ముగ్గురు బాలికలు హస్టల్ ప్రాంగణం నుండి ప్రధాన గేటు ద్వారా బయటకు వెళ్లి, తమ ఆధార్ కార్డులను ఉపయోగించి ఆర్టీసీ బస్సులో ప్రయాణించినట్లు గుర్తించారు. తదుపరి, అక్టోబర్ 31న రాత్రి 9:00 గంటల సమయంలో ఆ బాలికల విశాఖపట్నం ఆర్టీసీ కంప్లెక్స్ వద్ద ఉన్నారన్న సమాచారం అందడంతో, ఎస్సై సురేష్ చింతపల్లి ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా కు తెలియజేసి, తన బృందంతో కలిసి విశాఖపట్నానికి చేరుకున్నారు. అక్కడ ముగ్గురు బాలికలను సురక్షితంగా గుర్తించి, రాత్రి 4:00 గంటలకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి,హస్టల్ వార్డెన్‌కి అప్పగించారు. పిర్యాదు అందిన కొద్ది గంటల్లోనే మిస్సైన బాలికలను సురక్షితంగా గుర్తించి హస్టల్‌కి చేర్చడం ద్వారా పెద్ద ప్రమాదాన్ని నివారించామని ఎస్సై తెలిపారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు పోలీసు బృందం చురుకైన చర్యలను అభినందించారు. ఆదివాసి పిల్లలను సురక్షితంగా జిటిడబ్ల్యూ ఆశ్రమ పాఠశాలకు చేర్చిన జీకే వీధి ఎస్సై సురేష్ కు, ఏఎస్పీకి అధికారులకు పాఠశాల సిబ్బంది,విద్యార్థినుల తల్లిదండ్రులు,పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, ప్రజలు, ప్రశంసించారు.

# ఘనంగా శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి రాటమహొత్సవం





**విశాఖ పెన్ పవర్ నవంబర్ 1:** బురుజుపేట, శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ఈ నెల 19వ తేదీ నుంచి జరగబోయే మార్గశిర మాసోత్సవములు సందర్భంగా రాట మహొత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రత్యేక పూజ అనంతరం రాట మహొత్సవ వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆశీర్వచనం చేయగా ఆలయ ఈవో తీర్థప్రసాదములను అందజేశారు.

కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మవారి ఉత్సవములు ఘనంగా జరగడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. స్థానిక ప్రజలకు మరియు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో దర్శనం ఏర్పాట్లు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీమతి శోభారాణి, ఏఈవోలు, ఆలయ సిబ్బంది ,స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి నరసింహాచారి , కూటమి వార్డు అధ్యక్షులు, స్థానిక టిడిపి, జనసేన ,బిజెపి నాయకులు పాల్గొన్నారు...

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ.

మాజీ మంత్రి పాముల పుష్పశ్రీవాణి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ...





**గుమ్మలక్ష్మీపురం నవంబర్ 01. పెన్ పవర్.** మండలం పుట్టజమ్ము గ్రామంలో మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్పశ్రీవాణి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం శనివారం నాడు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.వైసీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయం సేకరిస్తున్నామన్నారు.పేద విద్యార్థులకు ఉచితంగా ఉన్నతమైన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యంగా వైసిపి పోరాటం చేస్తుందని.దీనిపై సామాన్య ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని ఆమె పేర్కొన్నారు.జగన్మోహన్ రెడ్డి పేదల కోసం తీసుకొచ్చిన సంస్కరణలను చంద్రబాబు తూట్లు పొడుస్తున్నారని,ప్రజా ఆరోగ్య రంగాన్ని టిడిపి ప్రభుత్వం దెబ్బతీస్తోందని,పేదలకు అందించే ఉచిత వైద్యాన్ని కూటమి ప్రభుత్వం ప్రైవేట్ పరం చేస్తూ పేదల జోబులు చిల్లులు చేస్తున్నారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ దీనమయ్య, ఎంపీటీసీలు. సర్పంచులు.మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 51 వ వార్డు లో మెడికల్ కాలేజిలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ





**మాధవదార, పెన్ పవర్ నవంబర్ 1 :** 51వ వార్డు కళింగ నగర్ ఈస్ట్ పార్కు వద్ద మెడికల్ కాలేజిలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమం ను వైయస్సార్సీపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మరియు 51 వ వార్డు కార్పొరేటర్ శ్రీ రెయ్యి వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు మరియు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి పాల్గొన్నారు. ఈ. సందర్భంగా అధికారి కూటమి ప్రభుత్వం కావాలని మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం వలన మధ్యతరగతి కుటుంబాలు మరియు పేద విద్యార్థులు చదవ లేక చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. అందువలన ఈ మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరంగా కాకుండా కోటి సంతకాలు సేకరణ చేసి ప్రభుత్వం పై తిరుగుబాటు చేసి ఎలాగైనా సరే ఈ మెడికల్ కాలేజీలని ప్రైవేట్ పరం కాకుండా ఆపాల్సిన బాధ్యత మనందరికీ ఉందని ఈ విధంగా కేకే రాజు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర,పార్లమెంట్,పార్టీ మండల అధ్యక్షుల

## వాహన కేసులు జరిమానాలు త్వరగా చెల్లించాలి : డిటీసీ



**మాధవధారా, పెన్ పవర్ నవంబర్ 01,:**రవాణా శాఖ మరియు పోలీసు డిపార్టుమెంటు ఇద్దరు కలిసి వాహన తనిఖిలలో కేసులు బాగంగా రాసిన జరిమానాలు( హెచ్ టీ టీ పీ ఎస్ ://ఈ చలానా. పరివాహన. జి ఓ వి. ఇన్) ద్వారా తొందరగా చెల్లించవలసిందిగా ఉప రవాణా కమిషనర్ ఆర్. సి హెచ్. శ్రీనివాస్ తెలిపారు. . రవాణా మరియు రవాణేతర వాహనములు త్రైమాసపు పన్నులు మరియు ఇతర సేవాలకై వాహన. పరివాహన. జి ఓ వి. ఇన్ చెల్లించవలసిందిగా కోరుతున్నాము.

# ఆయుర్ జీవా మరియు రోటరీ క్లబ్ కలిసి









**విశాఖ పెన్ పవర్ నవంబర్ 1:**డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్కూల్ లో మెడి కవర్ సహాయంతో హెల్త్ క్యాంపు నిర్వహించాము.క్యాంప్ లో స్పెషలిస్టులు డాక్టర్స గైనకాలజిస్ట్, స్కిన్ మరియు జనరల్ డాక్టర్స్ ద్వారా పిల్లలకు ఆరోగ్య చెకప్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించాల్సి వచ్చింది ప్రతి ఒక్క ప్పిల్లవాడు ఆరోగ్యంగా ఉండాలని, చదువుతోపాటు ఆరోగ్య సమస్యలు లేకుండా ఉండి సంపూర్ణమైన ఆరోగ్యం కలిగి ఉండాలని నిర్వహించాము. దీనిలో ప్రతి ఒక్క చైల్డ్" మై హెల్త్ మై రైట్ "అనే హక్కు వాళ్ళకి ఉందని కూడా తెలియ చేసాము. ఆయుర్ జీవ ఆర్గనైజేషన్ నుండి ఫౌండర్ ఎస్ .సుబ్బలక్ష్మి ప్రతి ఒక్క చైల్డ్ ఆరోగ్యంగా ఉండాలి మంచి న్యూట్రిషనల్ ఫుడ్ తీసుకోవాలని మరీ ముఖ్యంగా ఆడపిల్లలకు గైనిక్ ప్రాబ్లమ్స్ ఉంటే వాటిని కూడా చెక్ అప్ చేసి వాళ్ళలో ఏదైనా సమస్య ఉంటేముందుగానే గుర్తించి అనారోగ్య సమస్య లేకుండా చూడాలని చెప్పారు. రోటరీ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ అల్తాఫ్ ముస్త్రిఅల్తాఫ్ మేడం స్కూల్లో ప్రతిసారి వాళ్లకి ఎన్నో కార్యక్రమాలు చేస్తూ మెడికల్ క్యాంపు లో భాగస్వాములు అయ్యారు. రోటరీ ట్రెజరర్ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. విశాఖ ఐ హాస్పిటల్ నుండి పిల్లలకు అయి చెకప్ చేశారు. సుమారుగా 200 మంది పిల్లలకు ఆరోగ్య చెకప్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మెడికోవర్ నుండి డాక్టర్ శాంతి, డాక్టర్ హర్ష ,డాక్టర్ భాగ్య రాజ్, మెడికల్ కాంప్ ఆర్గనైజర్ శ్రీనివాసు, ఆయుర్ జీవ సిబ్బంది, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్కూల్ నుండి అరుణ పాల్గొన్నారు.

## జీవీఎంసీ జోన్ 2 పరిధిలో అసంపూర్తిగా యు జి డి పనులు

**12 వ వార్డు క్రాంతినగర్ లో 6 నెలలుగా పూర్తికాని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు**

**ఇబ్బంది పడుతున్న ప్రజలు పలుమార్లు ఫిర్యాదు చేసిన చెప్పిన పట్టించుకోని అధికారులు**





అరిలోవ 12వ వార్డు క్రాంతి నగర్ ఏరియాలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం మరియు పైపులైన్ కోసం తవ్వి సుమారు 6 నెలలు పైగా అవుతుందని ఇంతవరకు దీన్ని పైప్ లైన్ కోసం తవ్విన పూడ్చకుండా వదిలివేశారని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని,రేపు ఎల్లుండి రేపు ఎల్లుండి అంటు వాయిదా వేస్తున్నారని, నడవడానికి కూడా పలు ఇబ్బంది పడుతున్నామని, చీకటి పడితే మరింత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది స్థానిక ప్రజలు అధికారులు తీరిపోయి వెంటపడుతున్నారు. అధికారులు స్పందించి అసంపూర్తిగా నిలిచిపోయిన పనులను పూర్తిచేయాలని క్రాంతి నగర్ శ్రీ ప్రగతి సంక్షేమ సేవా సంఘం అధ్యక్షులు నేదురు సత్యనారాయణ తెలియజేశారు.

## వృద్ధురాలి వద్దకే వెళ్లి పింఛన్ అందజేసిన వెటర్నరీ అసిస్టెంట్



### మానవత్వం చాటిన దామనపల్లి వెటర్నరీ అసిస్టెంట్

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 1:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనపల్లి పంచాయతీకి చెందిన వెటర్నరీ అసిస్టెంట్ సత్యనారాయణ మానవత్వానికి నిదర్శనంగా నిలిచారు.తన పరిధిలోని లింగవరం గ్రామానికి చెందిన వృద్ధురాలు సాగిన అచ్చియమ్మ అనారోగ్యంతో తన కొడుకు కోడలు ఉంటున్న వేరే గ్రామంలో ఉన్నట్లు తెలుసుకున్న ఆయన, నవంబర్ 1న స్వయంగా ఆ వృద్ధురాలి కుమారుడు, కోడలు నివసిస్తున్న దొడ్డికొండ గ్రామానికి వెళ్లి ఆమెకు పింఛన్‌ను స్వయంగా అందజేశారు. వృద్ధురాలిని వ్యక్తిగతంగా కలసి ఆరోగ్యంపై ఆరా తీశారు. సత్యనారాయణ చూపిన ఈ మానవతా చర్య స్థానికంగా ప్రశంసలందుకుంది.ఈ కార్యక్రమంలో మండల పేసా ప్రధాన కార్యదర్శి మాదిరి చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పండుగ వాతావరణంలా పెన్షన్ల పంపిణీ





**గాజువాక పెన్ పవర్, నవంబర్ 01:**మహా విశాఖ నగరపాలక సంస్థ 86వ వార్డు దువ్వాడ సెక్టార్ 2,డాక్యార్డ్ కాలనీ, ఫకీర్ తకీయ లో పెన్షన్ల పంపిణీ, మరియు మత్స్యకార కుటుంబాలకు భరోసా కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నల్లూరు సూర్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వము ఇచ్చిన మాట ప్రకారము ప్రతి నెల ఒకటవ తేదీన అర్హులైన ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధి పనులు సమపాలంగా నిర్వహిస్తున్న నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు అని అన్నారు. అలాగే తుఫాను వలన ఇబ్బందులు గురైన మత్స్యకారులకు రాష్ట్రవ్యాప్తంగా భరోసా కిట్లు పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు.. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ వేగుంట శ్రీనివాస్ , జనసేన వార్డు అధ్యక్షుడు కాదా శ్రీను , సెక్రటరీ గంటల త్రినాథ్, వార్డు టీడీపి ఉపాధ్యక్షుడు కొర్లన రమేష్ , బూత్ ఇన్చార్జులు గోవింద్ ప్రధాన్ ,నాయుడు,రమణ ,వార్డ్ నాయకులు నాగార్జున , కాసాపు వెంకటేష్ , బీసీ సెల్ వార్డు అధ్యక్షుడు కోటపాటి వెంకటసుబ్బయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్ జీవ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు




**విశాఖ ఎన్ పవర్ నవంబర్ 1:**ఆయుర్ జీవ ఆధ్వర్యంలో సేవా సమాజం సంస్థ నుండి ఫౌండర్ మౌనిక స్పెషల్ చిల్డ్రన్ కి న్యూట్రిషన్ మెటీరియల్ ని మరియు పుస్తకాలు పెన్ను 30 మంది పిల్లలకు సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మౌనిక మాట్లాడుతూ ప్రతి ఒక్క చైల్డ్ మంచి ఆరోగ్యకరమైన న్యూట్రిషన్ ఫుడ్ తీసుకోవాలని మంచి వ్యాయామం ఉండాలని సూచించారు. మన యొక్క మానసిక స్థితి మెరుగు పడడం పడడం కోసం ఆటలాడుకోవాలని, దాని ద్వారా చురుకుదనం ఏర్పడుతుందని చెప్పారు. ఆయుర్ జీవ ఫౌండర్ సుబ్బలక్ష్మి మాట్లాడుతూ. మంచి ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యం మెరుగుపడి అనారోగ్య బారిన పడకుండా ఉండగలుగుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సేవా సమాజం సిబ్బంది, ఆయుర్జీవ సిబ్బంది నరేష్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జనవాణి కార్యక్రమం

**అల్లిపురం పెన్ పవర్ నవంబర్ 1:** దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ 34వ వార్డు మనోరమ థియేటర్, సాయిబాబా ఆలయం వద్దవద్ద జనవాణి కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కూటమి వార్డు అధ్యక్షులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ పలువురు నుంచి వినతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు సమస్యలు అక్కడికక్కడే అధికారుల సమక్షంలో కొన్ని అర్జీలు పరిష్కారం కాగా పరిష్కారం కానీ అర్జీలను వెంటనే పరిష్కరించమని సంబంధిత అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు కష్టాలకు కన్నీళ్ళను మిగిల్చిందనీ తెలిపారు. ప్రజల వద్దకు తానే స్వయంగా వెళ్లి సమస్యలను పరిష్కరించడం ఎమ్మెల్యేగా ఎంతో సంతృప్తిని ఇస్తుందని తెలిపారు. అదే విధంగా నియోజకవర్గంలో ఎవరికైనా ఇటువంటి సమస్యలు ఉన్న తమను సంప్రదించాలని తెలిపారు. నియోజకవర్గం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, కూటమి పాలనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ శివ ప్రసాద్ రెడ్డి , ఇతర కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, స్టేట్ డైరెక్టర్లు, కూటమి వార్డు అధ్యక్షులు, సీనియర్



నాయకులు, వివిధ విభాగాల అధిపతులు, కార్పొరేటర్ శ్రీ నాగరాజు , జీవీఎంసీ సిబ్బంది, సచివాల సిబ్బంది , రెవిన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది ఎలక్ట్రికల్ సిబ్బంది, కూటమి నేతలు పాల్గొన్నారు..

# మొంథా తుఫాను వలన నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలి

### గిరిజన సమాఖ్య మండల కార్యదర్శి పాంగి నాగేశ్వరరావు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, నవంబర్ 1:**అల్లూరి సీతారామరాజు జిల్లా, జీకే వీధి మండలం,దారకొండ పంచాయతీ, పేట్రాయి గ్రామంలో మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను గిరిజన సమాఖ్య మండలం కార్యదర్శి పాంగి.నాగేశ్వరరావు పరామర్శించారు. మొంథా తుపాను ప్రభావంతో విపరీతమైన గాలులు వలన రాగులు,సామలు పూర్తిగా నేలమట్టం అయ్యాయన్నారు.మండలంలో చాలా మంది రైతులకు మొంథా తుఫాను వలన పంట నష్టం జరిగిందని, నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారము చెల్లించాలని గిరిజన సమాఖ్య మండల కార్యదర్శి పాంగి నాగేశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య మండల సహాయ కార్యదర్శి ఈ. రాము ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు బియ్యం , నిత్యావసర పంపిణీ



**అల్లిపురం పెన్ పవర్ నవంబర్ 1:**తుఫాను కారణంగా వేట నిషేధిత సహకారం ద్వారా మత్స్యకారుల కుటుంబాలకు సహాయం నిమిత్తం కూటమి ప్రభుత్వం 50 కేజీలు బియ్యంతో పాటు నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ 34వ వార్డులో పలువురు మత్స్యకారులు కు 50 కేజీలు బియ్యంతో పాటు నిత్యాసర వస్తువులను ఎమ్మెల్యే చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల పక్షపాతి ప్రభుత్వం అని మరొకసారి నిరూపతమైందని తెలియజేశారు . తుఫాను వలన ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందుగానే చర్యలు తీసుకునీ , నష్ట నివారణ చర్యలు చేపట్టిన ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్య మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ , ప్రభుత్వ అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎఎస్ఓ శ్రీహరి , కూటమి నేతలు పాల్గొన్నారు..

# జీవీఎంసీ 61వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ల పంపిణీ





### లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు

**మల్కాపురం, పెన్ పవర్, నవంబర్ 1 :** జీవీఎంసీ 61వ వార్డు, మల్కాపురం ప్రాంతంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ రోజు ఉదయం నుంచి వార్డులోని పల్లివీధి, నగరాలు వీధి, గొల్లవీధి, రెడ్డివీధి, శెట్టిబలిజివీధి, జాలర్ వీధి, గాంధీజీ వీధి, హరిజన వీధి ప్రాంతాల వారీగా ప్రభుత్వం నిర్ణయించిన పెన్షన్ లబ్ధిదారుల ఇళ్లకు ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు స్వయంగా వెళ్లి పెన్షన్‌లను అందజేశారు. పెన్షన్ లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి ఆరోగ్యం, జీవన విధానం గురించి అడిగి తెలుసుకున్న గణబాబు మాట్లాడుతూ “సమాజంలోని ప్రతి వృద్ధుడు, వికలాంగుడు, విధవ మహిళలు, బడుగు వర్గాల ప్రజలు ఆర్థికంగా సురక్షితంగా ఉండేలా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఎన్టీఆర్ భరోసా పథకం అందుకు ప్రతీక” అని పేర్కొన్నారు. అలాగే 91వ, 90వ వార్డులలో కూడా ఎమ్మెల్యే గణబాబు తనయుడు, టీడీపీ యువనేత మౌర్య సింహ పాల్గొని ఇంటింటికీ వెళ్లి నెలవారీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లను స్వయంగా లబ్ధిదారుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో



కూటమి నేతలు, జీవీఎంసీ అధికారులు, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు. స్థానికులు తమ ఇళ్లకు వచ్చి పెన్షన్ అందజేసిన గణబాబు, మౌర్య సింహకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. వృద్ధులు, మహిళలు, లబ్ధిదారులు ప్రభుత్వంపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# మొంథా తుఫాను వల్ల నష్టపోయిన సుమారు 1200 మత్స్యకార కుటుంబాలకు భరోసా కిట్లు అందజేసిన రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా





**గాజువాక : పెన్ పవర్, నవంబర్ 01:**జాతీయ విపత్తుల నుంచి ప్రజలను కాపాడటంలో అలుపెరుగని పాత్ర పోషించిన వ్యక్తిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాజువాక నియోజకవర్గ శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక మండల రెవెన్యూ కార్యాలయం వద్ద మత్స్యకారుల భరోసా కిట్లు పంపిణీ మరియు తుఫాను బాధితుల పునరావాస బాధితులకు రేషన్ పంపిణీ నీ లాంఛనంగా ప్రారంభించారు. మత్స్యకార భరోసా పంపిణీ కార్యక్రమంలో దిబ్బపాలెం మరియు గంగవరం లో చేపల వేట వల్ల నష్టపోయిన బాధిత కుటుంబాలకు పరిహారం అందజేయడం జరిగింది. రాష్ట్ర ప్రజల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో గాజువాక మండల రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, గాజువాక పౌరసరఫరాల అధికారి రవి, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్, జిల్లా లీగల్ సెల్ నాయకులు వెన్నెల ఈశ్వరరావు, నియోజకవర్గ నాయకులు అక్కిన లక్ష్మణరావు, బైపిల్లి గాంధీ, గోమాడ వాసు,బలగా బాలు నాయుడు, పోతిన వెంకటేశ్వరరావు, వియ్యపు నరేష్, ఆఫీజ్,, దాట్ల శ్రీనివాసరాజు, దువ్వి శ్రీను, లక్కోజు దేవి,యజ్ఞప్రియ, వనజ, కత్తి తిలక్, రోయ విశ్వనాథం, శ్రీనివాస్ రెడ్డి, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సీలేరు కాంప్లెక్స్ పరిధిలో పుష్కలంగా నీటి నిలువలు..!

- మొంథా తుఫాన్ తో బలిమెల. డొంకరాయి జలాశయాల్లో పెరిగిన నీటి మట్టాలు..
- జెన్కో సూపర్డెంట్ ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి..





**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 1**:ఏపీ జెన్కో సీలేరు జలవిద్యుత్ కాంప్లెక్స్ పరిధిలోగల పలు రిజర్వాయర్లలో నిలకడగా నీటిమట్టాలు ఉన్నాయని జెన్కో సూపరింటెండెంట్ ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.విలేకరులతో ఆయన మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా గత మూడు రోజులుగా కురిసిన వర్షాలకు జోలాపుట్, బలిమెల,గుంటవాడ, డొంకరాయి జలాశయాల్లో పుష్కలంగా నీటి మట్టాలు పెరిగాయని తెలిపారు. రానున్న రోజుల్లో ఈ నీటితో పుష్కలంగా విద్యుత్ ఉత్పత్తి చేయొచ్చని రెండు రాష్ట్రాల సరిహద్దు బలిమెల జలాశయంలో ఈ తుఫాన్ కారణంగా గురువారం ఉదయంకి 108 టిఎంసిల నీరు ఉందని ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు బలిమెల జలాశయానికి రోజుకి 7000 క్యూసెక్కుల నీరు చేరుతుందని అన్నారు.బలిమెల పూర్తిస్థాయి నీటిమట్టం 1516 అడుగులో ప్రస్తుతం 1508 అడుగులు నీటిమట్టం ఉందని అన్నారు. జోలాపుట్ లో 33 టీఎంసీలు, డొంకరాయిలో 14 టీఎంసీలు నీరు ఉందని అన్నారు. ప్రస్తుతం సీలేరు కాంప్లెక్స్ లో జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్తు ఉత్పత్తికి డిమాండ్ లేదని అన్నారు. ప్రస్తుతం తుఫాను కారణంగా జల విద్యుత్ కేంద్రాల్లో నీరు ఎక్కువగా ఉండడంతో అక్కడ విద్యుత్ ఉత్పత్తి ఎక్కువగా చేపడుతున్నామని అన్నారు.

# 13 వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



**విశాఖ తూర్పు పెన్ పవర్ విశాఖపట్నం నవంబరు 01:** జీవీఎంసీ జోన్ 2 పరిధి 13వ వార్డు శ్రీకృష్ణాపురంలో ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పంపిణీ కార్యక్రమం జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి.వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ.పాల్గొని పెన్షన్ పంపిణీ చేసారు.అనంతరం శ్రీకృష్ణాపురం స్మశాన వాటికలో మొక్కలు పెరిగాయని వాటిని వెంటనే తొలగించాలని జోనల్ కమిషనర్ కు కార్పొరేటర్ తెలిపారు.స్పందించి రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు జక్కన్న,పైడిరాజు.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సింహాచలం శ్రీ స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, నవంబర్ 1 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం, ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారి నిత్య కల్యాణం ఈరోజు అంగరంగ వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి శ్రీ గోవిందరాజ స్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్ఠింపజేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న భక్తుల గోత్రనామాలతో సంకల్పం చెప్పి, పాంచరాత్రాగమ శాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తదనంతరం కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలు భక్తి భావంతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల అనంతరం, భక్తులకు వేదాశీర్వచనాలు అందజేయగా, స్వామివారి ప్రసాదాలు మరియు శేష వస్త్రాలు పంచిపెట్టారు. కార్యక్రమం ముగిసిన అనంతరం భక్తులకు స్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు. ప్రతిరోజూ నిత్య కల్యాణ సేవలో పాల్గొనే భక్తులకు స్వామివారి కటాక్షం ఎల్లప్పుడూ లభిస్తూనే ఉంటుంది. సింహాచలం క్షేత్రం విశిష్టతను ప్రతిబింబించే ఈ సేవ, భక్తుల ఆధ్యాత్మిక జీవితానికి మహత్తరమైన పుణ్యఫలితాన్ని అందిస్తుందని తెలిపారు.

## సింహాచలంలో వైభవంగా శ్రీ స్వామివారి స్వర్ణ తులసీదళార్చన







**సింహాచలం, పెన్ పవర్, నవంబర్ 1 :** దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానంలో ఈరోజు స్వర్ణ తులసీదళార్చన మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ పుణ్యసేవను ఆలయ వైదిక సిబ్బంది మరియు అధికారులు శాస్త్రోక్త విధానంలో, అత్యంత భక్తి, ఘనతలతో నిర్వహించారు. భక్తుల సమక్షంలో శ్రీ స్వామివారికి 108 బంగారు పుష్పాలతో స్వర్ణ తులసీదళార్పణ చేశారు. వేకువజామున అర్చక స్వాములు సుప్రభాత సేవతో శ్రీ స్వామివారిని మేల్కొలిపి, ప్రాతఃకాల పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజ స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి, ఆలయ కల్యాణ మండపంలోని వేదికపై అధిష్ఠింపజేశారు. వేదమంత్రాల ఘోష, నాదస్వర మంగళ వాయిద్యాల నడుమ, భక్తులు మహానందంతో పాల్గొన్న ఈ స్వర్ణ తులసీదళార్చన సేవ భక్తి, వైభవ, ఆధ్యాత్మికతతో నిండిపోయింది. దేవస్థానం అధికారులు ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వర్ణ తులసీదళార్చన శ్రీ స్వామివారి కృపకు ప్రతీక. ఈ సేవలో పాల్గొన్న భక్తులందరికీ స్వామివారి అనుగ్రహం లభిస్తుంది. సింహాచల క్షేత్రం ఎల్లప్పుడూ భక్తి, సేవ, పుణ్యపరంపరలతో వెలుగొందుతుందని పేర్కొన్నారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్, విశాఖ మేయర్





**సింహాచలం, పెన్ పవర్, నవంబర్ 1 :** ఆంధ్రప్రదేశ్ సముద్ర మార్గ మండలి చైర్మన్ దమచర్ల సత్యనారాయణ (సత్య) ఈరోజు శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలం శ్రీ స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించారు. రాష్ట్ర సముద్ర వాణిజ్య అభివృద్ధి, పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, మరియు తీరప్రాంత ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్న చైర్మన్ ని దేవస్థానం ప్రాంగణంలో ఆలయ అధికారులు ఘనంగా ఆహ్వానించారు.

అలాగే విశాఖపట్నం మేయర్ పీలా శ్రీనివాస్, కార్పొరేటర్ పిసిని వరాహ నరసింహ కూడా పాల్గొన్నారు. చైర్మన్ ని స్వాగతించినవారిలో ఆలయ ప్రోటోకాల్ పర్యవేక్షణ అధికారి సునీల్ కుమార్, పి.ఆర్.ఓ నాయుడు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధా, ఆలయ పర్యవేక్షణ అధికారి కె.వెంకటేశ్వరరావు, అలాగే అర్చక స్వాములు కూడా ఉన్నారు. ధ్వజస్తంభం వద్ద నాదస్వర మంగళ వాయిద్యాల నడుమ, వేద మంత్రోచ్చారణలతో చైర్మన్ దంపతులను ఘనంగా ఆహ్వానించి, ఆలయ సంప్రదాయ ప్రకారం స్వామివారి కప్పస్తంభం ఆలింగనం చేయించి, అనంతరం అంతరాలయ దర్శనం కల్పించారు. తరువాత వేదపండితులు వేదాశీర్వచనాలు అందించగా, ఆలయ అధికారులు స్వామివారి పవిత్ర ప్రసాదాలు మరియు శేష వస్త్రాలు చైర్మన్ దమచర్ల సత్యనారాయణ దంపతులకు, విశాఖ మేయర్ పీలా శ్రీనివాస్ కి, కార్పొరేటర్ పిసిని వరాహ నరసింహకి అందజేశారు. ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేసే నేతలు స్వామివారి ఆశీర్వాదం పొందడం క్షేత్రానికి కూడా గౌరవకరం. సింహాచలం క్షేత్రం ఎల్లప్పుడూ భక్తిశ్రద్ధలతో, సేవామార్గంతో వెలుగొందుతూనే ఉంటుందని పేర్కొన్నారు.

## కంబాల ఆధ్వర్యంలో ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**గోకవరం, పెన్ పవర్,నవంబర్ 01:** గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అన్నారు. స్వతంత్ర సమరయోధుడిగా ప్రజలకు విశేష కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజానగరం బిజెపి మండల అధ్యక్షులు ఆళ్ల శివ నాగ రాజు, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, పెద్దాడ వెంకన్న దొర, బత్తుల నానాజీ, దాసరి ధర్మరాజు, పసల గణేష్, దేశాల నరేష్, నాగ రమేష్, రాయపాటి సత్యనారాయణ, దోసపాటి సుబ్బారావు, మండే గౌతమ్, తటికొండ సురేష్, మళ్ల అధిశేషు, కాకర దుర్గారావు, ధార శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.ఆర్. వెంకటాపురంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ల పంపిణీ

* టీడీపీ వార్డు ఇంచార్జ్ దాడి రమేష్ నాయుడు చేతుల మీదుగా పంపిణీ





**గోపాలపట్నం, పెన్ పవర్, నవంబర్ 1 :** ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఆదేశానుసారం, జీవీఎంసీ 92వ వార్డు ఆర్.ఆర్. వెంకటాపురం పరిధిలో ఈ రోజు ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డు ఇంచార్జ్ దాడి రమేష్ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని, లబ్ధిదారులకు పెన్షన్‌లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా వృద్ధులు, వికలాంగులు, విధవ మహిళలు, బడుగు వర్గాల ప్రజలకు ఆర్థిక భద్రత కల్పించడం టీడీపీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఈ సంక్షేమ పథకాలు ప్రతి వ్యక్తికి చేరేందుకు మేము కట్టుబడి ఉన్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గొన్నాబత్తుల అప్పలరాజు, వాసు, గణేష్, అలాగే సచివాలయం సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. పెన్షన్ లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలు తెలుసుకున్న నాయకులు ప్రజల నుంచి అభినందనలు అందుకున్నారు. ఇంటికి వచ్చి పెన్షన్ అందజేసినందుకు ప్రభుత్వం, నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ఈ పథకం వృద్ధులకు నిజమైన భరోసా" అని అన్నారు.

## బాజీజంక్షన్ సంతలో మంచినీటి సమస్యకు పరిష్కారం

బోరింగ్ ప్రారంభోత్సవం చేసిన కార్పొరేటర్ బొమ్మిడి రమణ





**ఎన్ఏడి, పెన్ పవర్, నవంబర్ 1 :** విశాఖ పశ్చిమ నియోజకవర్గంలోని 90వ వార్డ్, బాజీజంక్షన్ సంత ప్రాంతంలో గత కొంతకాలంగా ఎదురవుతున్న మంచినీటి సమస్యకు పరిష్కారం లభించింది. వ్యాపారులు మరియు స్థానిక ప్రజలు ఈ సమస్యను 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణకి తెలియజేయగా, ఆయన వెంటనే స్పందించి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు సూచనల మేరకు జీవీఎంసీ వాటర్ సప్లై విభాగంతో సమన్వయం చేసి, కొత్త బోర్ మంజూరీ చేయించి, ఈ రోజు బోరింగ్ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో సంత ప్రాంతంలోని వ్యాపారులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వాటర్ సప్లై ఏ.ఈ, సిబ్బంది సమక్షంలో బోరింగ్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా వర్తకులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే గణబాబు, కార్పొరేటర్ బొమ్మిడి రమణ ప్రజల సమస్యకు వెంటనే స్పందించి పరిష్కారం చూపినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు శరగడం అరుణ్, మాజీ వార్డ్ అధ్యక్షులు యలమంచిలి ప్రసాద్, వాటర్ సప్లై ఏఈ, వాటర్ సప్లై సిబ్బంది, వర్తక సంఘం అధ్యక్షుడు రమణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రజలతో మాట్లాడుతూ కార్పొరేటర్ బొమ్మిడి రమణ, "ప్రజల సమస్యలు పరిష్కరించడం నా బాధ్యతగా భావిస్తాను. బాజీజంక్షన్ సంతలో నీటి కొరత ఇక ఉండదు. జీవీఎంసీ సహకారంతో నిరంతర నీటి సరఫరా కల్పిస్తాం" అని తెలిపారు.

ప్రజల స్పందన

స్థానిక వ్యాపారులు మాట్లాడుతూ, "ఇప్పటివరకు సంతలో నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడ్డాము. బోర్ ఏర్పాటుతో పెద్ద సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికింది" అన్నారు. ఈ కార్యక్రమం ప్రజలందరిలో సంతోషాన్ని నింపింది.

సదా ప్రజల సేవలో – బొమ్మిడి రమణ

"సదా మీ సేవలో" అన్న నినాదంతో పనిచేస్తున్న 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషిస్తూ, వార్డ్ అభివృద్ధికి కృషి చేస్తున్నారు.

# గ్రామం కోసం శ్రమదానం - రింతాడ చేలక వీధి యువత ఆదర్శం

పరిశుభ్ర లక్ష్యంగా శ్రమదానం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, నవంబర్ 1:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ పంచాయతీ పరిధిలోని చేలక వీధి గ్రామంలో యువత, గ్రామస్తులు కలిసి ఆదర్శప్రాయమైన శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఉదయం గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్, పీసా కార్యదర్శి సాకెరి రాజేష్ కుమార్, పంచాయతీ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ కుమారి సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. యువతీ,యువకులు స్వచ్ఛందంగా పాల్గొని గ్రామంలోని రోడ్ల ఇరువైపులా పేరుకుపోయిన తుప్పలను తొలగించి, మురుగు నీటి ప్రవాహ మార్గాలను శుభ్రం చేశారు. అనంతరం పంచాయతీ క్లాప్ మిత్రులు గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ చల్లి పరిశుభ్రత చర్యలు చేపట్టారు. గ్రామ ప్రజలకు తడి, పొడి చెత్తను వేర్వేరుగా చెత్త బుట్టల్లో వేయాలని, అలాగే ఐవిఆర్ఎస్ కాల్స్‌పై స్పందించాలని సూచించారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయరాదని, స్వచ్ఛమైన గ్రామం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పంచాయతీ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ కుమారి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సోమలింగం, గోవిందు రావు, వీరన్న, యువకులు చంద్రశేఖర్, దావీదు, చిన్నబ్బాయి, శ్రీను, చంటి, కృష్ణ, బాబురావు, గోవింద్ రాజ్, చరణ్, లచ్చన్నతో పాటు క్లాప్ మిత్రులు కన్నబాబు, బాలరాజు, రాజుబాబు, జోగిరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి శ్రీ కృష్ణాపురంలో కోటి సంతకాల సేకరణ



**విశాఖ తూర్పు పెన్ పవర్ విశాఖపట్నం నవంబరు 01:**విశాఖ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త మొల్లి అప్పారావు నాయకత్వంలో వార్డు అధ్యక్షులు సత్యాల వెంకట్ ఆధ్వర్యం శ్రీకృష్ణ పురం గ్రామంలో,కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజిలను ప్రైవేట్ పరం చేస్తున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ చేస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా, ఇంటి ఇంటికి వెళ్లి,కూటమి ప్రభుత్వం వైద్య విద్యను పేద విద్యార్థులకు దూరం చేస్తూ,ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తూ,పేద విద్యార్థులకు చేస్తున్న మోసాన్ని గడప గడపకు వెళ్లిప్రజలకు తెలియపరచి వారి మద్దతుగా సంతకాలు సేకరానా చేపట్టారు. ఈయొక్క కార్యక్రమంలో వార్డు నాయకులు పాల్గొన్నారు

## ఏకలవ్య పాఠశాలలో జన్ జాతీయ గౌరవదివాస్ ఉత్సవాలు




**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 1 :**
చింతపల్లి ఏకలవ్యపాఠశాలలో జన్ జాతీయ గౌరవ దివాస్ ఉత్సవాలు ప్రిన్సిపాల్ మనోజ్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను ప్రారంభించారు. భగవాన్ బిర్సా ముండా జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం నవంబర్ 1 నుండి 15 వరకు దేశవ్యాప్తంగా ఈ ఉత్సవాలునిర్వహించబడును ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థుల్లో గిరిజనుల హక్కులపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు, వ్యాసరచనలు, ప్రసంగ పోటీలు వంటి పలు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ప్రిన్సిపాల్ మనోజ్‌కుమార్ మాట్లాడుతూ, గిరిజనుల హక్కుల కోసం పోరాడిన భగవాన్ బిర్సా ముండా సేవలు స్ఫూర్తిదాయకమైనవని, ఆయన చూపిన మార్గంలో మనమందరం నడవాలని, విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. భగవాన్ బిర్సా ముండా (1875–1900) జార?ండ్ రాష్ట్రానికి చెందిన గొప్ప గిరిజన వీరుడనీ ఆయన జీవిత విశేషాలను వివరించారు. అందులో ఆయన గిరిజనులపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరించి, 'ఉలగులాన్' అనే స్వాతంత్ర్య ఉద్యమాన్ని ప్రారంభించారని తెలిపారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గిరిజన సమాజాన్ని చైతన్యపరచి, స్వయంపాలన కోసం పోరాడారన్నారు. అబువా దిసుం, అబువా రాజ్" (మన భూమి, మన రాజ్యం) అనే నినాదం ద్వారా గిరిజన సమాజంలో స్వాభిమానం, ఐక్యతను నింపారని, కేవలం 25 ఏళ్ల వయసులోనే ఆయన మరణించినప్పటికీ, ఆయన త్యాగం, పోరాటం నేటికీ స్ఫూర్తిగా నిలుస్తోందని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీచింగ్, నాన్–టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొని భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు.

# యల్లపువానిపాలెంలో వైభవంగా కార్తీక మాస మహోత్సవాలు





**శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామివారి ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు**

**గోపాలపట్నం, పెన్ పవర్, నవంబర్ 1 :** జీవీఎంసీ 89వ వార్డు, యల్లపువానిపాలెం, సంతోష్ నగర్, గ్రామ దేవతల సంఘం (మీధ వీధి) ఆధ్వర్యంలో శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామివారి ఆలయంలో ఈ సంవత్సరం కార్తీక మాస మహోత్సవాలు ఘనంగా జరగనున్నాయి. ఈ మహోత్సవాలు 22 అక్టోబర్ 2025 బుధవారం ప్రారంభమై, 20 నవంబర్ 2025 గురువారం వరకు కొనసాగనున్నాయి. ఈ పర్వదినాలు శ్రీ థశెట్టి జగ్గయ్య తోట, సంతోష్ నగర్, యల్లపువానిపాలెం వద్ద ఉన్న ఆలయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతున్నాయి. ప్రతి రోజు ఉదయం 5 గంటలకు స్వామివారికి అభిషేకం జరుగుతుంది. ముఖ్యంగా సోమవారాల్లో తెల్లవారుజాము 3.30 గంటలకు ప్రత్యేక అభిషేకం నిర్వహించబడుతుంది.

**విశేష కార్యక్రమాల వివరాలు..**

తేది : 22.10.2025 (బుధవారం) కార్తీక మాస ప్రారంభం పూజా ప్రారంభోత్సవం,25.10.2025 (శనివారం) ప్రత్యేక పూజా కార్యక్రమాలు
01.11.2025 (శనివారం) మొదటి ఏకాదశి ఉ. 4.00 గం.లకు భక్తులచే లక్ష బిల్వార్చన (ఉచితంగా, భక్తులు పూజా సామగ్రి తేర్చుకోవాలి) 02.11.2025 (ఆదివారం) ద్వాదశి దీపదానాలు, సాలిగ్రామ దానాలు, స్వయంపాక దానాలు నిర్వహణ, 05.11.2025 (బుధవారం) కార్తీ క పౌర్ణమి రా. 8.00 గం.లకు పవిత్రమైన జ్వాలా తోరణం కార్యక్రమం, 15.11.2025 (శనివారం) రెండవ ఏకాదశి ప్రత్యేక పూజలు, 18.11.2025 (మంగళవారం) మాస శివరాత్రి రా. 7.00 గం.లకు విశేష శివాభిషేకం, 20.11.2025 (గురువారం) ముగింపు సమాపన కార్యక్రమాలు, 21.11.2025 (శుక్రవారం) పోలిస్వర్గం భక్తి శ్రద్ధలతో నిర్వహ



**పూజా రుసుములు**

కార్తీక మాస పూజా రుసుము రూ. 300 (నెలరోజులు) పూజా రుసుము చెల్లించి పాల్గొనే భక్తులకు ప్రతిదిన పూజా సేవలలో భాగస్వామ్యం కల్పించబడుతుంది. కార్తీక మాసం హిందువులలో అత్యంత పవిత్రమైన నెలగా పరిగణించబడుతుంది. ఈ మాసంలో శివపార్వతుల పూజ, దీపదానం, బిల్వార్చన వంటి కార్యక్రమాలు ఆధ్యాత్మిక శాంతిని, కుటుంబ సౌభాగ్యాన్ని ప్రసాదిస్తాయని పురాణోక్తి. యల్లపువానిపాలెం లో జరిగే ఈ మహోత్సవాలు ప్రాంతీయ భక్తులకు ఒక ఆధ్యాత్మిక విందుగా నిలుస్తున్నాయి. గ్రామ దేవతల సంఘం, ఆలయ కమిటీ తరపున భక్తులు కుటుంబ సమేతంగా హాజరై పూజల్లో, దానధర్మాల్లో పాల్గొని శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆశీర్వాదాలు పొందవలసిందిగా కోరడమైనది.

# ముంచంగిపుట్టు మండలంలో పింఛన్లు పంపిణీ చేసిన ఆర్టీసీ చైర్మన్ దొన్నుదొర





- ఎన్ని కష్టాలున్నా పెన్షన్ దారులకు 1 తేదీన పంపిణీ చేస్తాము.
- మండల వ్యాప్తంగా జోరుగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం.
- టిడిపి అరకు అసెంబ్లీ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబరు 01.**అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలంలో విజయనగరం జోన్ ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ సియ్యారి దొన్నుదొర పర్యటించి పలు గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ అవ్వ తాతలను, వితంతువులను, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రతి నెల ఒకటో తేదీనే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అందిస్తున్నారని దొన్నుదొర అన్నారు. ముంచంగిపుట్టు మండలంలో గల కిలగడ పంచాయతీ, కిలాగడ గ్రామంతో పాటు వనభసింగి పంచాయతీ లుంగాపుట్, ఏనుగురాయి పంచాయతీ బొండాపుట్టు, అదేవిధంగా ముంచంగిపుట్టు మండల కేంద్రంలోనూ టీడిపి, బిజెపి, జనసేన పార్టీ నాయకులతో కలిసి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేశారు. పెన్షన్ దారులను అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు సంతోషంగా ఉండడం కోసం ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందని, యువతకు ఉపాధి కల్పించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నూతన పరిశ్రమలను రాష్ట్రంలో తీసుకురావడం కోసం పారిశ్రామికవేత్తలతో నిరంతరం చర్చలు జరుపుతున్నారన్నారు. దానికి సాక్ష్యమే ఇటీవల విశాఖకు గూగుల్ రావడం అన్నారు. పించనుదారులకు ఇచ్చే పెన్షన్స్ లు ఒకటో తేదీని ఇవ్వాలన్నదే ప్రభుత్వ ముఖ్య ధ్యేయమని, దానిలో భాగంగానే కష్టాలు ఉన్నా సరే మొదటిరోజు అధికారంలోకి వచ్చిన నాడు నుంచి ఇప్పటివరకు యధావిధిగా కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, ప్రధాన కార్యదర్శి కొంతెరి జగన్రాయ్, రాష్ట్ర ఎస్టీసెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీలు గడ్డంగి రామమూర్తి, అడికటియ తిరుపతిరావు, సర్పంచ్లు వండేడబు లక్ష్మణ్, కోడా శివశంకర్, పిఏసిఎస్ మండల చైర్మన్ ఎస్ బాబూజీ, మాజీ మండల అధ్యక్షులు కిల్లో బలరాం, వంతాల రామస్వామి,



అరకు పార్లమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పి శాస్త్రి బాబు, సీనియర్ నాయకులు నీలకంఠంపాత్రో, లైకోన్, రఘునాథ్, క్లస్టర్ ఇన్చార్జి రామరావు, క్లస్టర్ ఇంచార్జ్ మజ్జి చిన్ని, పంచాయతీ అధ్యక్షులు సూర్యనారాయణ, బీమన్న, తిరుపతి, కె కామరాజు, పంచాయతీల టీడిపి కార్యదర్శిలు చిరంజీవిపాడల్, గోపాల్, ప్రభాకర్ ఒరిబంద, మహిళ నాయకురాలు సీసా రత్న, మూడు పంచాయతీల కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# గొందిపాకల గ్రామంలో టీటీడీ శ్రీనివాసుని కల్యాణోత్సవం.







- తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు.
- వీనుల విందుగా శ్రీనివాసుని కళ్యాణం.
- వేలాదిగా తరలివచ్చిన భక్తజనం.
- భక్తులకు తిరుమల లడ్డూ పంపిణీ.

**చింతపల్లి పెన్ పవర్ నవంబర్1 :-** గొందిపాకల పంచాయతీ కేంద్రంలో నూకాలమ్మ ఆలయం వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన శ్రీనివాసుని కల్యాణ మహోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య హోమం నిర్వహిస్తూ సాక్షాత్తు తిరుమలలో నిర్వహించేలా శ్రీనివాసుని కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గోవిందుని నామస్మరణంతో సభాప్రాంగణంమారుమ్రోగింది. కల్యాణోత్సవానికి హాజరైన వేలాదిమంది భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం స్వామి వారి దర్శనం సమీపంలో ఉన్నట్లు భక్తులంతా గోవింద నామస్మరణతో, భక్తులకు తిరుపతి లడ్డూ, ప్రసాదం, కుంకుమను తితిదే సభ్యులు పంపిణీ చేశారు. భారీ స్థాయిలో అన్నసమారాధన ఏర్పాటు చేశారు. మారుమూల గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. గొందిపాకలు, బద్దిమెట్ట, చిన్నబరడ, చిక్కుడుబట్టి గ్రామస్థులు కల్యాణోత్సవ విజయవంతానికి కృషి చేశారు. ఈ సందర్భంగా టిడిపి పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, చింతపల్లి ఎంపీపీ కోరాబు అనూషాదేవి, జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, స్థానిక సర్పంచి సాగిన వరలక్ష్మి, గోవిందు మాస్టారు, టిడిపి మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు, పీఏసీఎస్ చైర్మన్ గెమ్మెల అబ్బాయినాయుడు, చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కి ఊర్మిళ, వైస్ చైర్మెన్ రొబ్బా హస్వంత్, జనగాని వెంకటగిరి, అయ్యప్పస్వామి, రమేష్, బౌడు గంగరాజు, సింహాచలం, వెంకటేశ్వర్లు, లింగమూర్తి, అధిక సంఖ్యలో అర్చకులు, వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు



# ఘనంగా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు

**రంపచోడవరం, నవంబర్ 1 (పెన్ పవర్):** గిరిజన హక్కుల కోసం పోరాడిన భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని రంపచోడవరం ఐటీడీఏలో ఘనంగా నిర్వహించారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. స్మరణ్ రాజ్, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎస్. బొజ్జిరెడ్డి, డైరెక్టర్ గొర్లె దేబోరా సునీత, ఎస్డీపీఓ సాయి ప్రశాంత్ తదితరులు బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి, గిరిజన రైతులకు సబ్సిడీపై పవర్ టిల్లర్లు, ఆయిల్ ఇంజన్లు పంపిణీ చేశారు. స్వాతంత్ర సమరయోధుల వారసులను సత్కరించి, మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లు బాబు రమేష్, సీతంశెట్టి వెంకటేశ్వరరావు, కోసూరి కాశీ విశ్వనాథ్ రెడ్డి ,అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు భారీగా పాల్గొన్నారు.




# విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్, సైబర్ నేరాలపై అవగాహన





**కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 1:**విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించేందుకు కాకినాడ ట్రాఫిక్ పోలీస్ విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.వెంకటనగర్‌లోని ప్రగతి జూనియర్ కాలేజీ విద్యార్థినీ, విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్, హెల్మెట్ వాడకం, ఈవ్ టీసింగ్ మరియు సైబర్ నేరాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మరియు వీడియోల ద్వారా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్%-%1 ఇన్స్పెక్టర్ ఎన్. రమేష్, ఎస్ఐ బి. శంకర్‌రావు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.ప్రమాదాలు నివారించాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ముఖ్యంగా 1.మోటార్‌సైకిల్ నడిపే వారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి,2. ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, బైక్ స్టంట్స్ వలన జరిగే ప్రమాదాలు నివారించాలి,3.జీబ్రా లైన్స్ లేని ప్రదేశాల్లో రోడ్డు దాటే విధానం, ట్రాఫిక్ సైన్‌ల ప్రాముఖ్యత వివరించారు,4.ఆటోలలో పరిమితికి మించి ప్రయాణం చేయరాదు, బస్సుల ఫుట్‌పాత్‌లపై ప్రయాణించ రాదని సూచించారు.సీటు బెల్ట్ పెట్టుకోకపోవడం, సడన్ డోర్ ఓపెన్ చేయడం వంటి నిర్లక్ష్యాల వల్ల ప్రమాదాలు ఎలా సంభవిస్తాయో విద్యార్థులకు చూపించారు.అలాగే ఈవ్ టీసింగ్, మహిళల భద్రత పై అవగాహన కల్పించడంతో పాటు సైబర్ నేరాల గురించి కూడా వివరించారు.ఆన్లైన్ మోసాలు, ఫేక్ లోన్ యాప్స్, ఫేక్ జాబ్స్/వర్క్ ఆఫర్లు, డిజిటల్ అరెస్టుల వంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 112, 1930, 1972 నంబర్లకు కాల్ చేయవచ్చని చెప్పారు వివరించారు.

# నవంబర్ 25లోపు ఖాళీ స్థలాల యజమానులు పన్ను చెల్లించాలి



- కమిషనర్ సుధాకర్
- పన్ను చెల్లించని స్థలాలను 22(ఎ)లో చేర్చి స్వాధీనం చేసుకుంటాం హెచ్చరిక

**కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 1:**నగర అభివృద్ధి కోసం అన్ని వనరుల ద్వారా ఆదాయాన్ని పెంచి కాకినాడను రాష్ట్రంలో ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని కాకినాడ మున్సిపల్ కమిషనర్ కె.టి. సుధాకర్ తెలిపారు.శనివారం ఉదయం ఆయన శానిటేషన్ సర్కిల్%-%1 పరిధిలోని ఫ్రెండ్స్ కాలనీ, వైద్యనగర్ ప్రాంతాలను పర్యటించి, ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన చెత్తను పరిశీలించారు. ఈ సందర్భంగా ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు.తదుపరి ఎన్ఎఫ్ సిఎల్ రోడ్డులోని కల్వర్ట్‌ను పరిశీలించిన కమిషనర్ మాట్లాడుతూ, "నగరంలో పన్నులు చెల్లించని ఖాళీ స్థలాలను ఇప్పటికే గుర్తించాం.ఆ స్థలాల యజమానులు నవంబర్ 25లోపు పన్నులు చెల్లించాలి. గడువు నాటికి చెల్లించకపోతే ఆ స్థలాలను ప్రభుత్వం 22(ఎ) జాబితా లో చేర్చి స్వాధీనం చేసుకుంటాం" అని హెచ్చరించారు. నగరంలోని అనేక ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకుపోవడం వల్ల స్థానిక ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొంటూ, ఆ చెత్తను తొలగించి కాలనీల శుభ్రత, అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.ఈ పర్యటనలో హెల్త్ ఆఫీసర్ డా. పృథ్వీ చరణ్, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# మొంథ తుఫాన్ బాధితులకు ప్రభుత్వం తరపున నిత్యావసర సరుకుల పంపిణీ



**ఆత్రేయపురం పెన్ పవర్ నవంబర్ 1:**మొంథ తుఫాన్ ప్రభావంతో ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామం తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంది. భారీ వర్షాలు, గాలులతో అనేక ఇళ్లు దెబ్బతినగా, పంట పొలాలు జలమయం అయ్యాయి. ఈ నేపథ్యంలో తుఫాన్ బాధితుల కోసం గ్రామంలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రభుత్వం బాధితులకు అండగా నిలిచింది.శుక్రవారం ప్రభుత్వం తరపున పునరావాస కేంద్రాలలో నివసిస్తున్న బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు, బియ్యం, కూరగాయలు, తాగునీరు, పాలు మరియు ఇతర అవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు మెర్ల నాగేశ్వరరావు, గూడేల నాగేంద్ర గౌడ్, పల్లేటి నరసింహమూర్తి, అత్తిలి వెంకట్ పాల్గొన్నారు. స్థానిక రేషన్ డీలర్ నాని కూడా పంపిణీ కార్యక్రమంలో సహకరించారు.నాయకులు మాట్లాడుతూ "ప్రజలందరూ ధైర్యంగా ఉండాలి. ప్రభుత్వం అన్ని విధాల సహాయం చేస్తోంది. పార్టీ తరపున కూడా బాధితులకు అవసరమైన సహాయం అందించేందుకు ముందుంటాం" అని తెలిపారు.పునరావాస కేంద్రాలలో ఉన్న బాధితులు ఈ సందర్భంలో ప్రభుత్వం స్థానిక నాయకుల సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.

# విప్లవ అమరవీరుల సంస్మరణ సభలను జయప్రదం చేయండి




**కర్నాకుల వీరాంజనేయులు**

**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 1:** గోదావరి లోయ విప్లవ స్రవంతి నాయకుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41 వ వర్ధంతి సందర్భంగా భూమి, భుక్తి, విముక్తి పోరాటాలలో అసువులు బాసిన అమరవీరులకు విప్లవ జోహార్లు అర్పిస్తూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగే అమరవీరుల సంస్మరణ సభలను జయప్రదం చేయాలని ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు పిలుపునిచ్చారు. శనివారం జగ్గంపేట మండలం రామవరం రంగవల్లినగర్ లో ఏపీ ఆర్ సి ఎస్, ఏఐఎఫ్టీయూ, పిడిఎస్ యు (వి), ప్రగతిశీల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి) ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజా సంఘాల శ్రేణులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు ప్రధాన వక్తగా హాజరయ్యారు. ప్రజా సంఘాల శ్రేణులతో వీరాంజనేయులు అమరవీరుల సంస్మరణ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి అమరవీరులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ పీడిత ప్రజల విముక్తి కోసం చేసిన అమరవీరుల త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్సిఎస్ నాయకులు కొండ దుర్గారావు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, జిల్లా నాయకులు కే రామలింగేశ్వర రావు, ఎల్లే సత్తిబాబు, ఏ ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచె అంజిబాబు, జిల్లా అధ్యక్షులు మడికి సత్యం, పి డి ఎస్ యు ( వి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడితి సతీష్, ప్రగతిశీల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి) జిల్లా కన్వీనర్ డొక్కులూరి సంగీత, రెడ్డి దుర్గాదేవి, చింతపల్లి రత్నం, మహాలక్ష్మి, తదితరులు హాజరయ్యారు.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం - ఎమ్మెల్యే సత్యప్రభ

- రాచపల్లిలో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్‌ల పంపిణీ



**ప్రత్తిపాడు, పెన్ పవర్, నవంబర్ 01 :**ప్రత్తిపాడు మండలం రాచపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన ఎన్‌టీఆర్ భరోసా సామాజిక పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యప్రభ పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమక్షంలో అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఎవరూ ఆర్థికంగా గానీ, సామాజికంగా గానీ వెనుకబడకూడదు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి అందేలా కృషి చేస్తున్నాం" అని తెలిపారు. పేదల జీవిత ప్రమాణాలను మెరుగుపరచే దిశగా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఆమె పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో మరింత సేవ చేయడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే సత్యప్రభ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, టిడిపి, జనసేన నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. గ్రామస్తులు ఎమ్మెల్యే సత్యప్రభకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆదిత్య కళాశాలలో మాదకద్రవ్యాల అనర్థాలపై అవగాహన సదస్సు






**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 1:**స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, రెడ్ క్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే అనర్థాలపై రాజమహేంద్రవరం ఈగల్ టీం సర్కిల్ ఇన్స్పెక్టర్ సూర్యమోహన్ అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులే దేశ భవిష్యత్తుకు రథసారథులని యువత మాదక ద్రవ్యాలు వైపు మళ్లకుండా క్రమశిక్షణతో విద్యనభ్యసించి దేశ పురోభివృద్ధికి. పాటుపడాలన్నారు . మాదకద్రవ్యాలను తరిమికొట్టి జీవితాన్ని క్రమబద్ధీకరించుకోవాటానికి అనేక ఉదాహరణలతో వివరనాత్మకమైన కథనాలతో విద్యార్థులను అప్రమత్తం చేశారు. ఈ కార్యక్రమంలో డ్రగ్స్ వద్దు బ్రో వద్దు గంజాయి వద్దు వ్యసనం సామూహిక సంకల్పం సమాజం నిర్మాణం అనే నినాదాలతో గల ప్లకార్డు లను ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలో సుమారు 300 మంది విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ ఫణికుమార్ మాట్లాడుతూ, విద్యార్థులంతా సమాజం నుంచి మాదకద్రవ్యాలను తరిమికొట్టాలని ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో ఈగల్ టీం ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్ కళాశాల ఎన్ఎస్ఎస్ డీన్ డా. జీవీఎస్ నాగేశ్వరరావు, ప్రోగ్రాం ఆఫీసర్ బి విమల, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గంటా దయానంద బాబు పాల్గొన్నారు.

# 'మొంథా' తుఫాన్ ఫైటర్ అవార్డు సీఎం చేతుల మీదుగా అందుకున్న ఎమ్మెల్యే పంతం నానాజీ

తుఫాన్ సమయంలో సైనికుడిలా శ్రమించిన నానాజీని ప్రశంసించిన సీఎం చంద్రబాబు




**కాకినాడ రూరల్, పెన్ పవర్, నవంబర్ 1:**ఇటీవల రాష్ట్రాన్ని వణికించిన 'మొంథా' తుఫాన్ సమయంలో ప్రజల పట్ల చూపిన సేవాస్ఫూర్తిని గుర్తిస్తూ కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీకి రాష్ట్ర ప్రభుత్వం లి"మొంథా తుఫాన్ ఫైటర్ అవార్డు"లిను ప్రదానం చేసింది. శనివారం ఉదయం సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన సత్కార కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా ఈ అవార్డును అందజేశారు.తుఫాన్ సమయాల్లో అధికారులతో సమన్వయం చేసుకుంటూ బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస శిబిరాల్లో వసతులు కల్పించడం, అవసరమైన సహాయం అందించడం వంటి చర్యల్లో నానాజీ ముందుండి పనిచేశారు. రాత్రింబగళ్లు ఒక సైనికుడిలా ఫీల్డ్‌లో ఉండి ప్రజల పక్కన నిలిచిన నానాజీ సేవలను సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా ప్రశంసించారు.తన సేవలకు ఈ గుర్తింపు రావడం పట్ల ఎమ్మెల్యే పంతం నానాజీ హర్షం వ్యక్తం చేస్తూ, "ఇది వ్యక్తిగత గౌరవం కాదని, మా మండల ప్రజలందరి కృషికి లభించిన గుర్తింపు" అని పేర్కొన్నారు.

# ఇంచార్జీల కోసం కసరత్తు



**విజయవాడ, నవంబర్ 1, పెన్ పవర్:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ కీలక నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. త్వరలోనే ఇక నియోజకవర్గాలకు ఇన్ ఛార్జులను నియమిస్తారని పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం.

ఇప్పటి వరకూ చాలా నియోజకవర్గాలకు ఇన్ ఛార్జులున్నారు. అయితే గత ఎన్నికల్లో నాడు మంత్రులుగా ఉన్న వారిని ఎమ్మెల్యేలను నియోజకవర్గాలను మార్చి కొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. అయితే అలాంటి నియోజకవర్గాలకు వెళ్లి 2024 ఎన్నికల్లో ఓటమి పాలయిన నేతలు తమకు ఎన్నికల సమయంలో కేటాయించిన కొత్త నియోజకవర్గాలకు వెళ్లేందుకు ఆసక్తి చూపడం లేదు. జగన్ మాట కాదనకుండా కొందరు వెళుతున్నా మనస్ఫూర్తిగా అక్కడ క్యాడర్ తో మమేకం కావడం లేదు. ఈ విషయాలన్నీ వైసీపీ అధినేత దృష్టికి వచ్చినట్లు తెలిసింది. చాలా నియోజకవర్గాల్లో క్యాడర్ కు అందుబాటులో లేకపోవడం, కేవలం తనతో జరిగే సమావేశాలకు మాత్రమే హాజరవుతున్నారని గుర్తించారు. దీంతో క్యాడర్ కూడా అయోమయంలో పడింది. స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే ఏడాది ఆరంభంలోనే జరగనున్నాయి. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియ కూడా ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభమయింది. ఈ పరిస్థితుల్లో నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జులు యాక్టివ్ గా లేకపోతే స్థానిక సంస్థల ఎన్నికలలో సరైనోళ్లకు టిక్కెట్ ఇచ్చే అవకాశం ఉండదు. ఎవరో ఒకరికి సీట్లు కేటాయిస్తే పార్టీ రాజకీయంగా ఇబ్బందులు ఎదుర్కొంటుంది. . క్యాడర్ కూడా తమకు స్థానిక సంస్థల్లో అవకాశం దక్కుతుందని భావిస్తేనే యాక్టివ్ గా ఉంటారు. కానీ వారికి ఏ రకమైన హామీ ఇచ్చే నేత చాలా నియోజకవర్గాల్లో లేరు. అందుకే క్యాడర్ కూడా కొంత అయోమయంలో ఉంది. ఈ పరిస్థితుల్లో వైఎస్ జగన్ నవంబరు నెల తొలి వారంలో పార్టీని ప్రక్షాళన చేయాలని నిర్ణయించారని తెలిసింది. నియోజకవర్గాల ఇన్ ఛార్జులను తిరిగి నియమించే ప్రక్రియను ప్రారంభించనున్నారని చెబుతున్నారు. అప్పుడే క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం అవుతుందని ఆయనకు నివేదికలు అందడంతో నేతలు ఇష్టాయిష్టాలను కనుక్కున్న తర్వాత మాత్రమే వారిని ఇన్ ఛార్జులుగా నియమించాలా? వద్దా? అన్నది నిర్ణయిస్తారన్నది అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది.

# జేసీకి చెక్ దిశగా పావులు

**అనంతపురం, నవంబర్ 1, పెన్ పవర్:** తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పార్టీకి ఇబ్బందిగా మారారు. ఆయనపై అనంతపురం జిల్లా నేతలు కూడా చంద్రబాబు నాయుడుకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. జేసీ ప్రభాకర్ రెడ్డి తీరు వల్ల జిల్లాలో పార్టీకి రాజకీయంగా ఇబ్బందిగా మారుతుందని చెప్పినట్లు సమాచారం. ఆయన తాడిపత్రి నియోజకవర్గంలోనే వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నప్పటికీ ఆ ప్రభావం జిల్లా పార్టీపై కూడా పడే అవకాశముందని చంద్రబాబు దృష్టికి కొందరు నేతలు తీసుకు వచ్చారు. ఆయనను కట్టడి చేయకుంటే... నోటికి తాళం వేయకుంటే పార్టీ జిల్లాల్లో ఇబ్బందులు పడుతుందని తెలిపారు. జేసీ ప్రభాకర్ రెడ్డి ఇతర నియోజకవర్గాల్లోనూ తలదూరుస్తున్నారని, ఒంగోలు కు వెళ్లి అక్కడ కూడా వివాదానికి కారణమయ్యారని చంద్రబాబు దృష్టికి కొందరు నేతలు తీసుకెళ్లినట్లు తెలిసింది. దీంతో తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డిని పిలిచి త్వరలోనే ఆయనకు తగిన సూచనలు ఇవ్వాలని చంద్రబాబు భావిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి విషయంలో జేసీ ప్రభాకర్ రెడ్డి చేస్తున్న విషయాన్ని జిల్లా నేతలు కూడా పెద్దగా పట్టించుకోలేదు. తాడిపత్రి నియోజకవర్గంలోకి ఆయనను అడ్డుకోవడంతో పాటు పలు మార్లు ఆయనపై విమర్శలు చేసినా అది రెండు కుటుంబాల మధ్య జరుగుతున్న వైరంగానే భావించారు. కానీ ఆయన ఇటీవల ఐపీఎస్ అధికారి, ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిపై చేసిన వ్యాఖ్యలు పార్టీకి ఇబ్బందికరంగా మారాయి. దీనివల్ల టీడీపీ పై సాధారణ ప్రజల్లో ఒకరకమైన వ్యతిరేకత భావం ఏర్పడుతుందని చంద్రబాబు కు నేతలు చెప్పినట్లు తెలిసింది. . అయితే జేసీ ప్రభాకర్ రెడ్డిని కట్టడిని నేరుగా చేయాలంటే కష్టమేనని భావించిన చంద్రబాబు ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డిని పిలిచి క్లాస్ పీకాలని భావిస్తున్నారు. బహుశ లండన్ పర్యటన నుంచి రాగానే అస్మిత్ రెడ్డిని తన వద్దకు పిలిపించుకుని మాట్లాడాలని చంద్రబాబు భావిస్తున్నారు. మరొకవైపు రోహిత్ కుమార్ చౌదరిని బదిలీ చేయాలని కూడా జేసీ ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. కానీ రోహిత్ చౌదరి పదవీకాలాన్ని మరో ఏడాది ప్రభుత్వం పొడిగించడం వెనక కూడా జేసీ నోటికి కళ్లెం వేయడానికేనని అంటున్నారు. మరో ఏడాదిపాటు తాడిపత్రి ఏఎస్పీగా కొనసాగేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాకుండా ఎస్పీ కూడా జేసీ ప్రభాకర్ రెడ్డికి అపాయింట్ మెంట్ ఇవ్వకపోవడం వెనక ఆయనకు కూడా ప్రభుత్వ పెద్దల నుంచి స్పష్టమైన సంకేతాలు వచ్చినట్లేనన్నది తాడిపత్రిలో వినిపిస్తున్న టాక్.

# 5,250 కోట్ల నష్టం
## 4,794 కిలోమీటర్ల మేరకు రోడ్లు
## 1.38 లక్షల హెక్టార్లలో పంటలకు నష్టం

**విజయవాడ, నవంబర్ 1, పెన్ పవర్:** మొంథా తుఫానుతో కలిగిన నష్టంపై ఏపీ ప్రభుత్వం కేంద్రానికి నివేదిక అందించింది. తుఫాను వలన కలిగిన నష్టంపై ప్రాథమిక నివేదిక రూపొందించిన ఏపీ ప్రభుత్వం.. కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. తుఫాను కారణంగా రూ.5,244 కోట్ల మేర నష్టం కలిగినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. 4,794 కిలోమీటర్ల మేరకు రోడ్లు దెబ్బతిన్నాయని.. . 1.38 లక్షల హెక్టార్లలో పంటలకు నష్టం జరిగిందని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే కేంద్ర బృందాలను రాష్ట్రానికి పంపించి.. ఏపీకి సాయం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మొంథా తుఫాను వణికించింది. ప్రభుత్వం ముందస్తుగా చేపట్టిన చర్యలతో ప్రాణనష్టం లేకుండా బయటపడినప్పటికీ.. భారీగా ఆస్తి నష్టం సంభవించింది. మొంథా తుఫాను నష్టంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాథమిక నివేదిక రూపొందించింది. ఈ ప్రాథమిక నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపించింది. ఏపీ ప్రభుత్వం రూపొందించిన ప్రాథమిక నివేదిక ప్రకారం మొంథా తుఫాను బీభత్సంతో ఏపీలో రూ.5,244 కోట్ల మేర నష్టం వాటిల్లింది. రాష్ట్రంలోని 249 మండలాలపై తుఫాను ప్రభావం చూపించింది. 1434 గ్రామాలు, 48 పట్టణాలపై మొంథా తుఫాను ప్రభావం పడినట్లు ప్రాథమిక నివేదికలో పేర్కొన్నారు. మరోవైపు మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం బృందాలను పంపాలని ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ విజ్ఞప్తి చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తక్షణ సాయం చేయాలని సీఎస్ ఈ నివేదికలో కోరారు.మరోవైపు మొంథా తుఫాను కారణంగా 17 శాఖల్లో రూ.5,244 కోట్లు నష్టం వచ్చిందని నివేదికలో పేర్కొన్నారు. తుఫాను కారణంగా161 మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదైందని.. 4,794 కిలోమీటర్ల మేరకు రహదారులు దెబ్బతిన్నాయని కేంద్రానికి నివేదించారు. 1.38 లక్షల హెక్టార్లలో పంట నష్టం జరిగిందని.. సుమారుగా రూ.829 కోట్ల నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేశారు. ఆక్వారంగంలో రూ.514 కోట్ల నష్టం జరిగినట్లు అంచనా వేశారు. నీటిపారుదలశాఖకు రూ.234 కోట్లు, ఉద్యానవన పంటలకు రూ.40 కోట్ల నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. అలాగే కరెంట్ స్తంభాలు నేలకూలడం. విద్యుత్ వైర్లు తెగిపోవటం వంటి కారణాలతో విద్యుత్‌శాఖకు రూ.19 కోట్ల నష్టం జరిగిందని ప్రాథమికంగా అంచనా వేశారు. అలాగే తుఫాను కారణంగా 23 జిల్లాల 3,045 ఇళ్లు ధ్వంసమయ్యాయని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు.మొంథా తుఫాన్ తదనంతర చర్యలపై శుక్రవారం ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాటిలైట్ చిత్రాల ఆధారంగా పంట పొలాలు.. ఎక్కడెక్కడ నీట మునిగాయో గుర్తించాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో 24 గంటల్లోగా మొత్తం నీటిని మళ్లించాలని సీఎం చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారపంటలు నీట మునగడం వల్ల దిగుబడి తగ్గకుండా శాస్త్రవేత్తల సూచనలు తీసుకోవాలని.. అందుకు అనుగుణంగా తగిన విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. మొంథా తుఫాన్‌తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జరిగిన నష్టంపై కేంద్రానికి వెంటనే ప్రాథమిక నివేదిక అందించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు.అలాగే తుఫాన్ రక్షణ చర్యల్లో అత్యుత్తమంగా పనిచేసిన వారిని సన్మానించాలని అధికారులకు నిర్దేశించారు. ఈ నేపథ్యంలోనే.. అధికారులు ప్రాథమిక నివేదిక రూపొందించి.. కేంద్ర ప్రభుత్వానికి నివేదించారు.

# మహిళా సంఘాలకు సాధికారత దిశగా అడుగులు

**విజయవాడ, నవంబర్ 1, పెన్ పవర్:** దేశంలోనే అత్యధిక మహిళా పొదుపు సంఘాలు ఉన్న రాష్ట్రాల్లో ఒకటిగా ఉన్న ఆంధ్రప్రదేశ్ కీలక నిర్ణయాలు తీసుకునేలా చర్యలు తీసుకుంటోంది. మహిళా సాధికారత దిశగా కూటమి ప్రభుత్వం విప్లవాత్మకమైన అడుగు వేస్తోంది. పొదుపు సంఘాల సభ్యులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మెప్మా డ్వాక్రా సభ్యుల కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రకటించింది. మహిళా సంఘాలకు కేవలం ఆర్థిక సహాయం చేయడమే కాకుండా అత్యాధునిక డిజిటల్ శిక్షణ ఇవ్వనున్నారు. వారికి సులభతరమైన రుణాల మంజూరు చేయనున్నారు. మార్కెటింగ్ కోసం బ్రాండింగ్ రూపొందిస్తారు. సంపూర్ణ పారదర్శకతను అందించే వాట్సప్ సేవలతో ఒక సమగ్ర ప్యాకేజీ సిద్ధం చేశారు. మహిళల వ్యాపారాలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా, వారి ఉత్పత్తులు ఈ-కామర్స్ వేదికలపై అమ్ముడుపోయేలా పథకాలకు రూపకల్పన చేస్తున్నారు. సాధారణంగా స్వయం సహాయక బృందాలు కేవలం పొదుపు, పరస్పర రుణాలు తీసుకోవడంపై దృష్టి పెడతాయి. కొత్త ప్లాన్ ప్రకారం ప్రతి సంఘ సభ్యురాలు తమ వ్యాపార సామర్థ్యాన్ని పెంచుకోవడానికి వీలుగా, ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపయోగపడే 8 రకాల సేవల్ని మెప్మా అధికారులు అందుబాటులోకి తీసుకువచ్చారు. అందులో అత్యంత ప్రత్యేకమైనది 'ప్రజ్ఞ వర్చువల్ ట్రైనింగ్ అకాడమీ'. ఈ అకాడమీ ద్వారా మహిళా సభ్యులకు డిజిటల్ అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత వంటి అత్యంత కీలకమైన అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. ఈ శిక్షణ మొత్తం 12 రకాల ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సుల రూపంలో అందుబాటులో ఉంది.21వ శతాబ్దంలో వ్యాపారం చేయాలంటే డిజిటల్ నైపుణ్యాలు చాలా అవసరం. డబ్బును నిర్వహించడం, ఆన్‌లైన్‌లో మార్కెట్ చేయడం, నగదు లావాదేవీల నిర్వహణ వంటి అంశాలపై అవగాహన ఉండాలి. వారు కేవలం చిన్న యూనిట్‌లను నడపడమే కాక, ఆధునిక వ్యాపార ప్రపంచానికి సరితూగేలా తీర్చిదిద్దడం ఈ 'ప్రజ్ఞ' లక్ష్యం. ఈ ఆన్‌లైన్ కోర్సులు పూర్తి చేయడం ద్వారా, సంఘ సభ్యులు స్వయం ఉపాధికి సంబంధించిన 12 రకాల అవకాశాలను అందిపుచ్చుకునే వీలుకలుగుతుంది. శిక్షణతోనే ఈ పథకం ఆగడం లేదు. శిక్షణ పూర్తయిన వెంటనే, మహిళా పారిశ్రామికవేత్తలకు తమ వ్యాపారాలను స్థాపించడానికి వీలుగా బ్యాంకు రుణాలు మంజూరు చేస్తారు. ఈ రుణాలను ఉపయోగించి యూనిట్లు స్థాపించిన మహిళ, కనీసం పది మందికి ఉపాధి అవకాశాలు కల్పించి వారి ఆర్థిక ప్రగతికి తోడ్పడేలా కార్యక్రమాన్ని రూపొందించారు. అంటే, లక్ష మంది పారిశ్రామికవేత్తలు తయారైతే, వారు ప్రత్యక్షంగా పది లక్షల మందికి ఉపాధి కల్పించే అవకాశం కలుగుతుంది. మహిళా సంఘాల సభ్యులు తయారు చేసే ఉత్పత్తులకు తరచుగా ఎదురయ్యే అతిపెద్ద సమస్య మార్కెటింగ్. నాణ్యమైన బ్రాండింగ్ లేకపోవడం కూడా ఇబ్బందిగా ఉంటోంది. ఈ లోపాన్ని సరిదిద్దేందుకు ప్రభుత్వం 'అవని బ్రాండింగ్ మాన్యువల్' అనే ప్రత్యేక విధానాన్ని రూపొందించింది. 'అవని' ద్వారా మెప్మా సభ్యుల ఉత్పత్తులన్నింటికీ ఈ-కామర్స్ వేదికలపై ఒకే రకమైన బ్రాండింగ్, ప్యాకింగ్ విధివిధానాలు రూపొందించారు. ఈ కొత్త విధానం ద్వారా మహిళల ఉత్పత్తులు ఒక ప్రొఫెషనల్ లుక్‌ను సంతరించుకోనున్నాయి. ఇలా చేయడం వల్ల ఆ ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో గుర్తింపు వస్తుంది. ఒకే రకమైన బ్రాండ్‌తో మార్కెట్‌లోకి వెళ్లడం వల్ల, వినియోగదారుల్లో కూడా ఆ ఉత్పత్తులపై విశ్వాసం పెరుగుతుంది. ఫలితంగా మంచి గుర్తింపు లభిస్తుంది. వ్యాపార ఆలోచనలను పెంపొందించేందుకు 'లైవ్‌లీహుడ్ ప్రమోషన్స్' పేరుతో ఒక ప్రచార పుస్తకాన్ని సైతం ప్రచురించారు. పట్టణ ప్రాంతాల్లోని మహిళా సంఘాల సభ్యులు సులభంగా ప్రారంభించదగిన వివిధ వ్యాపార ఆలోచనలు ఇందులో ఉంటాయి.ఇప్పటి వరకు ప్రజలకు 'మన మిత్ర వాట్సప్ సేవలను' అందుబాటులో ఉన్నాయి. ఇందులో మహిళా సంఘాలకు కావాల్సిన వివరాలను పొందుపరుస్తున్నారు. ఇదో కీలకమైన మైలురాయిగా మారనుంది. ఈ వాట్సప్ సేవ ద్వారా, సంఘ సభ్యులు తమ వివరాలను ఎప్పుడైనా, ఎక్కడైనా తెలుసుకోవచ్చు. వారి పొదుపు, అప్పు, ఎస్ఎల్ఎఫ్, టీఎల్ఎఫ్ వివరాలు, సంఘాల ఆడిట్ నివేదిక వివరాలు కూడా ఈ 'మన మిత్ర' వాట్సప్ ద్వారా తెలుసుకోవచ్చు. దీనివల్ల పారదర్శకత పెరుగుతుంది. సభ్యుల్లో విశ్వాసం పెరుగుతుంది. తమ ఆర్థిక స్థితిపై పూర్తి అవగాహన ఉండటం వల్ల, మహిళలు తమ వ్యాపార నిర్ణయాలను మరింత పకడ్బందీగా తీసుకోగలరు.ప్రేరణా సఖి, లీప్ పుస్తకంఒక పథకం విజయం సాధించాలంటే, మార్గదర్శకత్వం, స్ఫూర్తి తప్పనిసరి. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం రెండు ప్రత్యేక డాక్యుమెంటేషన్ ప్రక్రియలను చేపట్టింది. ఇందులో విజయం సాధించిన వారి వివరాలు,

వారి కేస్ స్టడీని చెప్పనున్నారు. ప్రేరణ సఖి వీటి ద్వారా సంఘాల సభ్యుల్లో అత్యున్నత వ్యాపారాలు నిర్వహిస్తున్న మహిళల విజయగాథలను ప్రచురిస్తారు. ఈ విజయగాథలను మిగతా సభ్యులకు చెప్పడం ద్వారా స్ఫూర్తి పొంది, తమ వ్యాపారాలను వృద్ధి చేసుకోగలరు. లీప్ బుక్ ఈ పుస్తకం ద్వారా జీవనోపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకున్న మహిళల వివరాలు అందజేస్తారు. ఆడిట్ నివేదికలను ఇందులో నమోదు చేస్తారు. ప్రభుత్వం పథకం అమలు తీరును నిరంతరం పర్యవేక్షించడానికి వీలుంటుంది. పాత పద్ధతులకు స్వస్తి చెప్పి, డిజిటల్ శిక్షణ, సాంకేతిక పారదర్శకత, ఈ-కామర్స్‌కు అనుగుణంగా బ్రాండింగ్ , సంస్థాగత శిక్షణ వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా, ప్రభుత్వం మహిళా సాధికారతకు కొత్త నిర్వచనాన్ని ఇస్తోంది. దీంతో రానున్న ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక చిత్రాన్ని మార్చగలదని కూటమి ప్రభుత్వం భావిస్తోంది.

# కిలోకు 25 రూపాయిల కమీషన్

**తిరుమల, నవంబర్ 1, పెన్ పవర్:** తిరుమల లడ్డూ వివాదం పెను ప్రకంపనలకు దారితీసింది. ఈ కేసుకు సంబంధించి విచారణ వేగవంతంగా సాగుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో తిరుమల లడ్డు తయారీలో జంతు కొవ్వు వాడారని ఏపీ సీఎం చంద్రబాబు గత ఏడాది జూలైలో సంచలన వ్యాఖ్యలు చేశారు. అది మొదలు రచ్చ రచ్చ జరిగింది. కోట్లాదిమంది శ్రీవారి భక్తులు ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సిబిఐ నేతృత్వంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అధికారులు సంయుక్తంగా దర్యాప్తు చేపడుతున్నారు. గత కొద్దిరోజులుగా విచారణ కొనసాగుతోంది. అయితే ఇటీవల వైవి సుబ్బారెడ్డి సన్నిహితుడు, పీఏ గా భావిస్తున్న వెంకన్న అనే వ్యక్తి అరెస్టయ్యారు. ఆయన అరెస్టు సందర్భంగా ఈ ప్రత్యేక దర్యాప్తు బృందం రిమాండ్ రిపోర్టులో సంచలన అంశాలను బయటపెట్టింది.వాస్తవానికి టీటీడీ అధ్యక్షుడిగా వైవి సుబ్బారెడ్డి ఉండేవారు. ఈయన జగన్మోహన్ రెడ్డికి స్వయానా బాబాయ్. వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈయనను టీటీడీ అధ్యక్షుడిగా నియమించారు. నాలుగేళ్లపాటు ఇదే పదవిలో కొనసాగారు. వైసీపీ అధికారంలోకి వస్తే టీటీడీ అధ్యక్ష పదవి గురించే.. వై వి సుబ్బారెడ్డి కి ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వనట్లు ప్రచారం నడిచింది. అయితే ఏకధాటిగా నాలుగేళ్ల పాటు టీటీడీ అధ్యక్షుడిగా కొనసాగారు వైవి సుబ్బారెడ్డి. ఆ సమయంలో ఆయన పిఏగా అప్పన్న ఉండేవారట. అయితే లడ్డు వివాదం బయటకు వచ్చిన తర్వాత దీనిపై సిబిఐ విచారణ కోరుతూ ఇదే వైవి సుబ్బారెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఆయన పిటిషన్ తోనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో విచారణకు ఆదేశించింది సుప్రీంకోర్టు. ఇప్పుడు అదే దర్యాప్తు బృందం వై వి సుబ్బారెడ్డి ప్రధాన అనుచరుడు, పిఏను అరెస్టు చేయడం సంచలనంగా మారింది.రిమాండ్ రిపోర్ట్ లో సంచలన అంశాలు బయటకు వచ్చాయి. వై వి సుబ్బారెడ్డి హయాంలో టీటీడీని వెంకన్న ప్రభావితం చేశారన్నది ప్రధాన అభియోగం. బోలె బాబా సంస్థ టీటీడీకి నెయ్యి సరఫరా చేసేందుకు ముందుకు వచ్చింది. అయితే కిలో కు 25 రూపాయల వరకు కమీషన్ ను వెంకన్న డిమాండ్ చేసినట్లు రిమాండ్ రిపోర్ట్ లో పేర్కొన్నారు. అయితే బోలె బాబా సంస్థ ముందుకు రాకపోవడంతో అధికారులపై ఒత్తిడి తెచ్చి వారికి అవకాశం లేకుండా చేశారట. ప్రీమియర్ ఫుడ్స్ అనే సంస్థకు కాంట్రాక్ట్ ఇప్పించారని.. కమీషన్ ఇచ్చేందుకు ముందుకు రావడంతోనే అలా చేశారని రిమాండ్ రిపోర్టులో పేర్కొంది దర్యాప్తు బృందం. అయితే ఇలా వచ్చిన సొమ్మును వైవి సుబ్బారెడ్డి కి బదలాయించారని అనుమానం వ్యక్తం చేసింది. ఇప్పుడు ఈ కేసు సంచలనంగా మారింది. త్వరలో వైవి సుబ్బారెడ్డిని ప్రశ్నించే అవకాశం ఉంది

# మెగా బ్రదర్స్ మధ్య రాజకీయ విభేధాలు



**విజయవాడ, నవంబర్ 1, పెన్ పవర్:** మెగా బ్రదర్స్ మధ్య విభేదాలు వచ్చాయా? గొడవలు జరుగుతున్నాయా? ఈ వార్తల్లో నిజం ఎంత? ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. మెగా బ్రదర్స్ అంటే ఇండియన్ సినిమా ఇండస్ట్రీలోనే ప్రత్యేక గుర్తింపు ఉంది. ముగ్గురు మధ్య మంచి అనుబంధం ఉంటుంది. వారే కాదు మెగా కాంపౌండ్ వాల్ నుంచి వచ్చిన ప్రతి హీరో మధ్య ఒక ఎఫెక్షన్ కనిపిస్తుంది. అయితే ఇటీవల జరిగిన పరిణామాలతో అల్లు అర్జున్ మెగా కుటుంబానికి దూరమైనట్టే. ఆ విషయం పక్కన పెడితే మెగా కుటుంబంలో ఉండే ప్రతి హీరో చాలా బాధ్యతతో, అనుబంధంతో మెలుగుతుంటారు. అయితే ఇప్పుడు పవన్ కళ్యాణ్ సినిమాలతో పాటు పొలిటికల్ వైపు అడుగులు వేశారు. మధ్యలో ఓసారి మెగాస్టార్ చిరంజీవి రాజకీయాల్లోకి వెళ్లి బ్యాక్ డ్రాప్ అయ్యారు. నాగబాబు మాత్రం తమ్ముడు పవన్ కళ్యాణ్ కు అండగా నిలుస్తూ ఎమ్మెల్సీ అయ్యారు. ఇద్దరు తమ్ముళ్లను చూసి చిరంజీవి మురిసిపోతుంటారు. ఇటువంటి తరుణంలో ముగ్గురు మధ్య విభేదాలు వచ్చాయని సోషల్ మీడియాలో ఒక ప్రచారం అయితే మాత్రం జరుగుతోంది.ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాలతో మెగాస్టార్ చిరంజీవి అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. మొన్న ఆ మధ్యన బాలకృష్ణ అసెంబ్లీలో మాట్లాడారు. జగన్ హయాంలో సినీ పరిశ్రమకు జరిగిన అన్యాయాన్ని ప్రస్తావిస్తూ చిరంజీవి గురించి వ్యాఖ్యానించారు. నాడు ఎవరు వెళ్లిన జగన్మోహన్ రెడ్డి స్పందించలేదని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో చిరంజీవి గురించి బాలకృష్ణ తప్పుగా మాట్లాడినట్టు అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి బాలకృష్ణ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే ఏకంగా హైదరాబాదులో మెగా అభిమానులు సమావేశం అయితే అది చిరంజీవికి తెలియదా? నాగబాబు అనుమతి లేకుండా జరిగి ఉంటుందా? పవన్ కళ్యాణ్ కు కనీసం తెలియదా? అని ప్రశ్న ఉత్పన్నమవుతోంది. నాడు బాలకృష్ణ చేసిన వ్యాఖ్యల తర్వాత.. పవన్ కళ్యాణ్ కానీ.. నాగబాబు కానీ స్పందించలేదు. అదే చిరంజీవికి ఇబ్బందికరంగా మారిందన్నది ఒక ప్రచారం. అప్పటినుంచి చిరంజీవి మైండ్ సెట్ మారింది అన్నది సోషల్ మీడియాలో జరుగుతున్న ఒక చర్చ. చిరంజీవి వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికిమద్దతు తెలుపుతారని.. కొందరు అత్యుత్సాహంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. దీనిపై సోషల్ మీడియాలో కథనాలు కూడా వస్తున్నాయి. అప్పుడే ఇది ప్రచారం గా తేలిపోయింది. ముఖ్యంగా దీని వెనుక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉందని తెలుస్తోంది. గతంలో మెగా కుటుంబం నుంచి అల్లు అర్జున్ ను వేరు చేసి చూపించారు. అల్లు అర్జున్ తమ వాడిగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. ఇప్పుడు కూడా పవన్ కళ్యాణ్ కు వ్యతిరేకంగా చిరంజీవి ఉన్నారని చెప్పి.. మెగా అభిమానుల్లో ఒక చీలిక తేవాలన్నది ప్రయత్నం గా తెలుస్తోంది. అందులో భాగంగానే మెగా బ్రదర్స్ మధ్య విభేదాలు అంటూ ప్రచారం చేస్తున్నారే తప్ప.. అందులో ఎంత మాత్రం వాస్తవం లేదని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.మెగాస్టార్ చిరంజీవి పొందలేనిది.. దక్కించుకోలేని గౌరవం పవన్ కళ్యాణ్ దక్కించుకున్నారు. దానికి చిరంజీవి కూడా ఆనంద పడుతున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వానికి అధినేతగా చంద్రబాబు ఉన్నారు. ఆయన తరువాత డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ కు ఎనలేని ప్రాధాన్యత దక్కుతోంది. మరో బ్రదర్ నాగబాబుకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. త్వరలో మంత్రి పదవి సైతం ఇవ్వనున్నారు. దీనిపై మెగాస్టార్ చిరంజీవి సైతం సంతృప్తిగా ఉన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన నాడు చిరంజీవికి కూడా ఎంతో ప్రాధాన్యత దక్కింది. తన తమ్ముళ్లు ఇద్దరు రాజకీయ ప్రయోజకులు గా మారడంతో చిరంజీవి కూడా సంతృప్తిగా ఉన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇది ఇబ్బందికరంగా మారింది. మెగా అభిమానుల్లో ఒక గందరగోళం సృష్టించేందుకే ఈ కొత్త ప్రయోగం చేస్తున్నారని మెగా సన్నిహిత వర్గాలు అంచనా వేస్తున్నాయి

# ప్లేయింగ్ 11లో హర్లీన్ డియోల్‌కు ఛాన్స్.. ఫైనల్‌కు రెండు మార్పులతో ఇండియా!







**హైదరాబాద్ పెన్ పవర్:** మహిళల వరల్డ్ కప్ లో సౌతాఫ్రికాతో జరగబోయే ఫైనల్లో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. 47 ఏళ్ళ వరల్డ్ కప్ చరిత్రలో మూడో సారి ఫైనల్ కు వెళ్లిన మన జట్టు ఈ సారి టైటిల్ గెలవాలనే గట్టి పట్టుదలతో కనిపిస్తుంది. ఆదివారం (నవంబర్ 2) ముంబైలోని డాక్టర్ డివై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో ఫైనల్ జరగనుంది. సూపర్ ఫామ్ లో ఉన్న సౌతాఫ్రికాను ఓడించాలంటే అంత ఈజీ కాదు. ఆస్ట్రేలియాతో జరిగిన సెమీ ఫైనల్ టీంఇండియాలో ఫుల్ జోష్ నింపింది. 339 పరుగులను ఛేజ్ చేయడంతో ఆత్మవిశ్వాసం పెరిగింది. సౌతాఫ్రికాపై జరగనున్న మెగా ఫైనల్లో ఎలాంటి జట్టుతో బరిలోకి దిగుతుందో చూద్దాం..

సౌతాఫ్రికాపై జరగబోయే ఫైనల్లో ఓపెనర్ షెఫాలీ వర్మను ప్లేయింగ్ 11 నుంచి తప్పించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రతీక రావల్ గాయపడడంతో లక్కీగా జట్టులోకి వచ్చిన షెఫాలీ 10 పరుగులే చేసి నిరాశపరించింది. దూకుడుగా ఆడతుంది అనే పేరున్న ఈ యువ ఓపెనర్ ఫైనల్ లో కొనసాగడం కష్టంగానే కనిపిస్తుంది. షెఫాలీ ప్లేస్ లో హర్లీన్ డియోల్ తుది జట్టులోకి రావొచ్చు. డియోల్ మంచి ఫామ్ లో ఉంది. అంతేకాదు ఈ వరల్డ్ కప్ లోనూ కొని మంచి ఇన్నింగ్స్ లు ఆడింది. దీంతో స్మృతు మందానతో కలిసి ఇండియా ఇన్నింగ్స్ ఆరంభించవచ్చు. సెమీ ఫైనల్లో చోటు కోల్పోయిన డియోల్ ఫైనల్ లో ఛాన్స్ వస్తుందేమో చూడాలి.

**క్రాంతి గౌడ్ ఔట్:**

ఆస్ట్రేలియాతో జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్ లో టీమిండియా యువ ఫాస్ట్ బౌలర్ క్రాంతి గౌడ్ పేలవ ప్రదర్శన చేసింది. 6 ఓవర్లు బౌలింగ్ వేసి ఏకంగా 58 పరుగులు ఇచ్చింది. ఆమె ఎకానమీ ఓవర్‌కు 9.70 పరుగులు ఉండడం ఆందోళనకు గురి చేస్తుంది. అలిస్సా హీలీ వికెట్‌ను పడగొట్టినప్పటికీ భారీగా పరుగులు ఇవ్వడంతో ఆమె స్థానంలో అరుంధతి రెడ్డికి అవకాశం దక్కొచ్చు. అరుంధతి రెడ్డి ఈ టోర్నీలో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ లో కూడా ఆడలేదు. ఫైనల్ కు ఆమెను బరిలోకి దింపాలా.. వద్దా అని జట్టు యాజమాన్యం ఆలోచిస్తుంది. సౌతాఫ్రికా జట్టు స్పిన్ ఆడడంలో బలహీనం కాబట్టి స్నేహ రానాకి తుది జట్టులో స్థానం లభించినా పెద్దగా ఆశ్చర్యం లేదు.

ఫైనల్ జరగబోయే డివై పాటిల్ స్టేడియంలో వర్ష సూచనలు కనిపిస్తున్నాయి. వాతావరణ రిపోర్ట్స్ ప్రకారం ఫైనల్ కు కూడా వర్షం ముప్పు పొంచి ఉంది. ఈ టోర్నమెంట్ లో ఈ స్టేడియంలో జరిగిన చాలా మ్యాచ్ లు వర్షం కారణంగా ఫలితం రాలేదు. లీగ్ స్టేజ్ లో ఇండియా- న్యూజిలాండ్ మ్యాచ్‌కు పలు మార్లు వర్షం అంతరాయం కలిగించింది. ఆ తర్వాత బంగ్లాదేశ్ పై ఇండియా ఆడిన లీగ్ మ్యాచ్ కూడా ఫలితం రాకపోవడంతో మ్యాచ్ ను రద్దు చేశారు. గెలిచిన జట్టు ఛేజింగ్ చేసే అవకాశాలు ఎక్కువ కనిపిస్తున్నాయి. వర్షం ముప్పు ఉండడంతో సెకండ్ ఇన్నింగ్స్ లో మంచు ప్రభావం బౌలర్లకు ప్రతికూలంగా మారనుంది.

**ఇండియా ప్లేయింగ్ 11(అంచనా):**

స్మృతి మంధాన, షఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), దీప్తి శర్మ, రిచా ఘోష్ (వికెట్ కీపర్), అమంజోత్ కౌర్, రాధా యాదవ్, క్రాంతి గౌడ్, శ్రీ చరణి, రేణుకా ఠాకూర్

**సౌతాఫ్రికా ప్లేయింగ్ 11 (అంచనా):**

లారా వోల్వార్ట్(కెప్టెన్), తజ్మిన్ బ్రిట్స్, సునే లూస్, అన్నరీ డెర్క్‌సెన్, అన్నెకే బాష్, మారిజాన్ కాప్, సినాలో జాఫ్తా (వికెట్ కీపర్), క్లో ట్రయాన్, నాడిన్ డి క్లెర్క్, అయాబొంగా ఖాకా, నాన్‌కులులేకో మ్లాబా

# మెన్స్‌ను మించిపోయారు: వరల్డ్ కప్ విజేత, రన్నరప్‌లకు ప్రైజ్ మనీ ఎంతంటే..?




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్, శ్రీలంక వేదికలుగా జరుగుతున్న మహిళా క్రికెట్ వన్డే వరల్డ్ కప్ క్లైమాక్స్ కు వచ్చింది. నెల రోజుల పాటు అభిమానులను అలరిస్తూ వస్తున్న వరల్డ్ కప్ లో ఫైనల్ మాత్రమే మిగిలింది. టోర్నీ మొత్తం అద్భుతంగా రాణించిన ఇండియా, సౌతాఫ్రికా జట్లు ఫైనల్ ఆడనున్నాయి. ఆదివారం (నవంబర్ 2) జరగనున్న ఈ గ్రాండ్ ఫైనల్ ముంబైలోని డాక్టర్ డివై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో జరుగుతుంది. 12 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత ఇండియాలో వరల్డ్ కప్ జరగనుండడంతో ఫ్యాన్స్ ఈ సారి మన మహిళల జట్టు ట్రోఫీ గెలుస్తుందని ఆశలు పెట్టుకున్నారు. భారత్ చివరగా 2013లో ప్రపంచ్ కప్?కు ఆతిథ్యం ఇవ్వగా.. ఈ టోర్నీలో ఇండియా ఉమెన్స్ టీమ్ గ్రూప్ దశలోనే నిష్క్రమించింది. మరోవైపు సౌతాఫ్రికా మహిళా జట్టు తొలిసారి ఫైనల్ కు చేరుకుంది. ఫైనల్లో ఇండియాకు గెలిచి తమపై చోకర్స్ అనే ముద్రను పోగొట్టుకోవాలని చూస్తుంది. సొంత దేశంలో టోర్నీ కావడంతో భారత్ హాట్ ఫేవరెట్. ఈ ఫైనల్లో గెలిచిన జట్టుకు కాసుల వర్షం కురవడం ఖాయంగా కనిపిస్తుంది. ఈ టోర్నీలో విజేతగా నిలిచిన జట్టు.. రన్నరప్ గా నిలిచిన జట్టు ఎన్ని కోట్లు గెలుచుకుంటుందో.. టోర్నీ ప్రైజ్ మనీ ఎంతో ఇప్పుడు చూద్దాం.. ప్రస్తుతం జరుగుతున్న మహిళల వన్డే వరల్డ్ కప్ కు ఐసీసీ ప్రైజ్ మనీని భారీగా పెంచేసింది. మొత్తం వరల్డ్ కప్ ప్రైజ్ మనీ రూ. 122 కోట్లుగా నిర్ణయించారు. విజేతగా నిలిచిన జట్టుకు రూ. 39 కోట్ల రూపాయలు అందుతాయి. రన్నరప్ గా నిలిచిన జట్టుకు రూ. 20 కోట్ల రూపాయల ప్రైజ్ మనీ అందుతాయి. సెమీ ఫైనల్ గా నిలిచిన రెండు జట్లకు రూ. 10 కోట్ల ప్రైజ్ మనీ లభిచనుంది. ఒక్కో విజయానికి రూ. 30 లక్షల రూపాయాలు అందనున్నాయి. వరల్డ్ కప్ కు అర్హత సాధించిన 8 జట్లకు రూ. 2.2 కోట్ల రూపాయలు దక్కనున్నాయి.

చివరిసారిగా 2022లో జరిగిన వరల్డ్ కప్ తో పోలిస్తే ప్రైజ్ మనీతో 300 శాతం పెరగడం విశేషం. సెప్టెంబర్ 30 నుండి నవంబర్ 2 వరకు ఈ టోర్నీకి ఇండియా ఆతిథ్యమివ్వడంతో భారీ హైప్ నెలకొంది. ఎనిమిది జట్లు పాల్గొనే ఈ టోర్నమెంట్ ప్రైజ్ మనీ ఏకంగా 2023లో మెన్స్ క్రికెట్ లో ఇచ్చిన ప్రైజ్ మనీ కంటే ఎక్కువ కావడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. భారత్ వేదికగా జరిగిన 2023 వన్డే వరల్డ్ కప్ ప్రైజ్ మనీ రూ. 88 ఓట్ల రూపాయాలు కాగా.. ప్రస్తుతం ఇండియాలో జరగబోయే వరల్డ్ కప్ ప్రైజ్ మనీ రూ. 118 కోట్లు కావడం గమనార్హం. అంటే మెన్స్ కంటే రూ.30 కోట్లు ఎక్కువన్నమాట.

# సుదీర్ఘ కెరీర్ కు ముగింపు పలికిన భారత టెన్నిస్ దిగ్గజం

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత టెన్నిస్ దిగ్గజం, రెండుసార్లు గ్రాండ్‌స్లామ్ విజేత రోహన్ బోపన్న తన సుదీర్ఘ కెరీర్‌కు ముగింపు పలికాడు. 20 ఏళ్ల పాటు సాగిన తన ప్రొఫెషనల్ టెన్నిస్ ప్రయాణానికి వీడ్కోలు పలుకుతున్నట్టు శనివారం ప్రకటించాడు. పారిస్ మాస్టర్స్-1000 టోర్నమెంట్‌లో ఆడిన కొద్ది రోజులకే బోపన్న ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.భారత టెన్నిస్ చరిత్రలో అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకరిగా పేరుగాంచిన 45 ఏళ్ల బోపన్న, తన కెరీర్‌లో ఎన్నో శిఖరాలను అధిరోహించాడు. ముఖ్యంగా, 43 ఏళ్ల వయసులో 2024లో ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల డబుల్స్ టైటిల్ గెలిచి, ప్రపంచ నెం.1 ర్యాంకును అందుకొని చరిత్ర సృష్టించాడు. అంతకుముందు 2017లో గబ్రియేలా డబ్రోస్కీతో కలిసి ఫ్రెంచ్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్‌ను కూడా కైవసం చేసుకున్నాడు.తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని సోషల్ మీడియాలో ఒక సుదీర్ఘమైన, భావోద్వేగ పోస్ట్ ద్వారా వెల్లడించాడు. “జీవితానికి అర్థాన్నిచ్చిన దానికి ఎలా వీడ్కోలు చెప్పాలి? 20 ఏళ్ల మరపురాని ప్రయాణం తర్వాత, నేను అధికారికంగా నా రాకెట్‌కు విశ్రాంతినిస్తున్నాను” అని బోపన్న తన పోస్ట్‌లో పేర్కొన్నాడు. తన ప్రయాణం కూర్గ్ అనే చిన్న పట్టణంలో మొదలైందని, పగుల్లిచ్చిన కోర్టుల నుంచి ప్రపంచంలోని అతిపెద్ద వేదికలపై ఆడే స్థాయికి ఎదగడం ఒక కలలా ఉందని గుర్తు చేసుకున్నాడు.

ఈ ప్రయాణంలో తనకు అండగా నిలిచిన తల్లిదండ్రులు, సోదరి, భార్య సుప్రియ, కుమార్తె త్రిధ, కోచ్‌లు, అభిమానులు, దేశానికి కృతజ్ఞతలు తెలిపాడు. “భారత్‌కు ప్రాతినిధ్యం వహించడం నా జీవితంలో లభించిన గొప్ప గౌరవం. త్రివర్ణ పతాకం పేరుతో బరిలోకి దిగిన ప్రతిసారీ ఆ గర్వాన్ని, బాధ్యతను మోశాను” అని బోపన్న ఉద్ఘాటించాడు. తన కెరీర్‌లో మొత్తం ఐదు గ్రాండ్‌స్లామ్ ఫైనల్స్‌కు చేరిన బోపన్న, డేవిస్ కప్, ఒలింపిక్స్‌లోనూ దేశానికి ప్రాతినిధ్యం వహించాడు.

తాను పోటీల నుంచి తప్పుకుంటున్నప్పటికీ, టెన్నిస్‌తో తన బంధం ముగియలేదని స్పష్టం చేశాడు. “చిన్న పట్టణాల నుంచి వచ్చే యువ క్రీడాకారులలో స్ఫూర్తి నింపాలనుకుంటున్నాను. ఇది వీడ్కోలు కాదు, నాకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు” అని బోపన్న తన పోస్ట్‌ను ముగించాడు.



# నాగార్జున- జాకీ ష్రాఫ్ మధ్య ఈ కనెక్షన్ గురించి తెలుసా?





అక్కినేని నాగేశ్వరరావు నటవారసుడిగా కింగ్ నాగార్జున తన తండ్రి లెగసీని ముందుకు నడిపించడంలో విజయవంతం అయ్యారు. నేడు టాలీవుడ్ మూల స్థంభాలలో ఆయన ఒకరు. అగ్ర కథానాయకుడిగా దశాబ్దాల పాటు పరిశ్రమను ఏలిన నాగార్జున సినీనిర్మాతగాను తనదైన ముద్ర వేసారు. అన్నపూర్ణ స్టూడియోస్ అధినేతగా విజయవంతమైన వ్యాపారవేత్తగా, ఎంటర్ ప్రెన్యూర్ గాను సత్తా చాటారు.అయితే కింగ్ నాగార్జున నటుడు ఎలా అయ్యారు? ఆయన మొదటి సినిమా ఎంపిక వెనుక ఎవరున్నారు? అతడికి బాలీవుడ్ నటుడు జాకీ ష్రాఫ్ తో ఉన్న కనెక్షన్ ఏమిటి? ఇవన్నీ తెలుసుకుంటే అభిమానులకు నిజంగా బిగ్ సర్ ప్రైజ్. అసలు నాగార్జున %-%విక్రమ్%-% సినిమాని ఎంపిక చేసినది - అక్కినేని నాగేశ్వరరావు. ఇదే సినిమాతో బాలీవుడ్ లో జాకీ ష్రాఫ్ కూడా డెబ్యూ నటుడిగా ఆరంగేట్రం చేసాడు. ఒకే సమయంలో ఒకేసారి నాగార్జున, జాకీ ష్రాఫ్ ఆరంగేట్రం చేయడం అప్పట్లో ఒక పెద్ద విషయం. ఎయిటీస్ క్లాస్ హీరోల్లో ఇప్పటికీ జాకీ ష్రాఫ్ నాగార్జునకు కనెక్ట్ అయి ఉన్నారు. అతడు నాగార్జున, చిరంజీవి, వెంకటేష్ లాంటి నటులకు అత్యంత సన్నిహితుడు.కింగ్ నాగార్జునకు

నటవారసుడిగా తెరంగేట్రం చేసినా నాగార్జున ప్రయోగాల బాటలో తనదైన మార్క్ వేస్తూ ఇండస్ట్రీ బెస్ట్ హీరోగా నిరూపించారు.

%-%విక్రమ్%-% సినిమా ఆశించిన విజయాన్ని ఇవ్వలేదు. ఆ తర్వాత అతడు మజ్ను, జానకి రాముడు, విక్కీ దాదా లాంటి హిట్ చిత్రాల్లో నటించాడు. రామ్ గోపాల్ వర్మతో %-%శివ%-% సినిమా ట్రెండ్ సెట్టర్ గా మారింది. ఈ సినిమా కల్ట్ క్లాసిక్ హిట్ గా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఆర్జీవీని దర్శకుడిగా పరిచయం చేస్తూ నాగార్జున స్వయంగా అన్నపూర్ణ బ్యానర్ లో నిర్మించిన ఈ చిత్రం దర్శకహీరోలిద్దరికీ బిగ్ బ్రేక్ నిచ్చింది.కెరీర్ ఆరంభం ఎన్నో స్ట్రగుల్స్ ఎదుర్కొన్న నాగార్జున, జాకీ ష్రాఫ్ వారు ఎంపిక చేసుకున్న క్రాఫ్ట్ లో మాస్టర్స్ అయ్యారు. ఇద్దరూ ప్రయోగాత్మక పంథాలో కెరీర్ ని నడిపించారు. జాకీ ష్రాఫ్ సహాయనటుడిగా, హీరోగా వైవిధ్యమైన పాత్రలతో మెప్పించారు.

ఒక



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com